



# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

గురువారం, 05 ఫిబ్రవరి 2026

పేజీలు 16




మండల పరిధిలోని కొండుపల్లి గ్రామంలో జరుగుతున్న అక్రమ మైనింగ్ మరియు సోమవారం రాత్రి జరిగిన ప్రమాదంలో ఇరువురు యువకులు గాయపడిన సంఘటనపై బుధవారం అధికార యంత్రాంగం స్పందించింది. మైనింగ్ జరుగుతున్న సర్వే నెంబర్లు 698 ఏ 698 బి 2 ల లో రెవిన్యూ శాఖ మరియు భూగర్భ గనుల శాఖ అధికారులు పర్యటించారు.

పెద్దవడుగూరు మేజర్ న్యూస్


## పుష్పాను తలపిస్తున్న
# మైనింగ్ మాఫియా!

04

అక్రమ మైనింగ్ ఆపే దమ్ము అధికారులకు ఉందా?

ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ కోట్లు కొల్లగొడుతున్న మైనింగ్ మాఫియా

రాత్రికి రాత్రికి మైనింగ్ సామాగ్రి స్వాహా!!



## మాతృ శిశు మరణాలు తగ్గించాలి..

పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లాలో మాతృ శిశు మరణాలు తగ్గించాలని కలెక్టర్ శ్యాంప్రసాద్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలోని వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని బ్లడ్ బ్యాంక్ కు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం ఉచితంగా చేపట్టాలన్నారు. ప్రతి సమావేశానికి అసిస్టెంట్ డైరెక్టర్ హాజరుకావాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి ఫైరోజా బేగం, ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ అధికారి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

నేడు 3వేల మందికిపైగా
## ఇంటి పట్టాల పంపిణీ
విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కాలవ పిలుపు



రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం నియోజక వర్గం లోని ఐదుమండలాల్లో సుమారు 3వేల మందికి పైగా నేడు (గురువారం) ఉదయం 10.30 గంటలకు స్థానిక మార్కెట్ కమిటీ యార్డులో ఇంటి స్థలాల పట్టాలు, పొజిషన్ సర్టిఫికెట్లు పంపిణీ చేయనున్నట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలిపారు. మార్కెట్ కమిటీలో సభావేదిక ఏర్పాట్లను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పేదల సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. ఇంటి పట్టాల పంపిణీలో అధికారులు లబ్ధిదారులు, టీడీపీ, భాజపా, జనసేన పార్టీల నేతలు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

08

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై సమీక్ష సమావేశం





వారసత్వపు ఆస్తిలో వాటా ఇవ్వకుండా
# ఆక్రమించుకుంటున్నారు..

న్యాయం చేయాలని జిల్లా జిల్లా కలెక్టర్, ఎస్పీకి బాధితురాలు విజ్ఞప్తి

తల్లిదండ్రుల వారసత్వపు ఆస్తిలో సమాన వాటా ఇవ్వాల్సి ఉండగా, ఎలాంటి బాగా పరిష్కారాలు చేయకుండానే.. నా అన్న కుమారులు దౌర్జన్యంగా ఇంటిని నేలమట్టం చేసి.. స్థలంను తమ పేరు మీద రికార్డులు మార్చుకుని.. ఆస్తి మొత్తాన్ని ఆక్రమించుకోవాలని ప్రయత్నిస్తున్నారని..

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనారోగ్యం, కుటుంబ పోషణకు ఆస్తిలో తన హక్కు వాటాను ఇప్పించి న్యాయం చేయాలని మహిళ సాకే సరస్వతి అనే మహిళ సత్యసాయి జిల్లాలో ఇటీవల జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సత్యసాయి జిల్లా కలెక్టర్, ఎస్పీలకు సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాధిత మహిళ సాకే సరస్వతి మీడియాతో తమ ఆవేదనను వ్యక్తం చేసింది. మా సొంతూరు రామ గిరి మండలం పేరూరు గ్రామమని, మా తల్లిదండ్రులు సాకే సత్యనారాయణ, లక్ష్మీదేవమ్మలకు మేము ముగ్గురు సంతానమని తెలియజేశారు.

02





లోపాలులేని పట్టాదారు పాస్ పుస్తకాలు
## మంజూరు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

దేమకేతపల్లిలో జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పర్యటన

శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్: రైతులకు ఎలాంటి లోపాలు లేని పట్టాదారు పాసు పుస్తకాలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ స్పష్టం చేశారు. చిలమత్తూరు మండలం దేమకేతపల్లి గ్రామంలో జాయింట్ కలెక్టర్ పర్యటించి, మార్చి నెలలో అందించనున్న పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను విస్తృతంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టాదారు పాస్ పుస్తకాల డ్రాఫ్ట్‌లను జాగ్రత్తగా పరిశీలించిన జాయింట్ కలెక్టర్ , ఈ-కేవైసీ ప్రక్రియలో రైతు వేలి ముద్రల నమోదు, భూమి వివరాలు, రైతుల వ్యక్తిగత వివరాలలో ఉన్న లోపాలను సరిదిద్దేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక అధికారుల బృందం పనితీరును సమీక్షించారు. ఎలాంటి చిన్న తప్పిదాలు కూడా లేకుండా పాసుపుస్తకాలు సిద్ధం చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు రైతులకు పూర్తిగా లోపరహితమైన పాస్ పుస్తకాలు అందించాలనే ప్రభుత్వ కృషిలో భాగంగా జిల్లా యంత్రాంగం సమిష్టిగా పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి, రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చిలమత్తూరు తహశీల్దార్ మనోజ్ కుమార్, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్, గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ సర్వేయర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ మలెమ్మ దేవి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్: మండలంలో ని జాజ ర కల్ గ్రామంలో బుధవారం శ్రీ మలెమ్మ దేవి అమ్మవారి పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాయదుర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు పాల్గొని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డి పార్టీ కన్వీనర్ మోహన్ రెడ్డి గ్రామ ప్రజలు, టీడీపీ నాయకులు గోవిందరెడ్డి, మనోజ్ కుమార్ రెడ్డి, భీమ్ రెడ్డి ఈశ్వర ధనుంజయ రెడ్డి సురేంద్ర బసిరెడ్డి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## కుష్టు వ్యాధిపై విద్యార్థులకు అవగాహన




వజ్రకరూర్, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో కుష్టు వ్యాధిని సమూలంగా నివారించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కుష్టు వ్యాధి నివారణ అధికారిని డాక్టర్ జయలక్ష్మి, వజ్రకరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ తేజస్వి తెలిపారు. మండలంలోని కొనకొండ్ల మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ ఝాన్సీ రాణి అధ్యక్షతన విద్యార్థులకు బుధవారం కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించారు. ప్రపంచవ్యాప్తంగా కుష్టి వ్యాధిపై అవగాహన పెంచేందుకు, చికిత్స పట్ల ప్రచారం చేయడానికి ప్రతి ఏడాది అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కుష్టి వ్యాధిపై విద్యార్థులకు పలు సలహాలు, సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ జయప్రద, పారామెడికల్ ఆఫీసర్ నాగన్న, డిపిఎంఓ మరియా దాస్, ఆరోగ్య విస్తరణ అధికారి గురు ప్రసాద్, కుమారస్వామి, హెల్త్ సూపర్వైజర్ నాగ శంకర్, హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సత్యనారాయణ, ఏఎన్ఎం అరుణ జ్యోతి, వ్యాయామ ఉపాధ్యాయులు శర్మాస్ వలి, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం

### క్యాన్సర్ పై విజయం స్క్రీనింగ్ తో సాధ్యం



బెలుగు ప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప ప్రభుత్వ వైద్య శాఖ ఆధ్వర్యంలో కేజీబీవీ పాఠశాల నందు ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా బుధవారం క్యాన్సర్ వ్యాధిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ సి సూపర్వైజర్ వెంకటరమణ ఏఎన్ఎం రాధా, ఎస్ ఓ నాగరత్న బాయి పాల్గొని కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి నివారణకు స్క్రీనింగ్ ఎంతో ముఖ్యమని, క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, ప్రమాదకారక కారణాలు, ముందస్తు నిర్ధారణ యొక్క ప్రాముఖ్యత, ఆరోగ్యకరమైన జీవనశైలి పాటించాల్సిన అవసరం, పొగాకు మరియు మద్యం వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే క్యాన్సర్ వ్యాధిని ప్రారంభ దశలో గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని, ముఖ్యంగా 30సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మహిళల్లో సర్వైకల్ మరియు బ్రెస్ట్ క్యాన్సర్, పురుషులలో ఓరల్ క్యాన్సర్ వంటి వ్యాధులపై ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఆరోగ్యంపై అవగాహనతో పాటు జీవనశైలి మార్పులు కూడా క్యాన్సర్ నివారణలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఆశా కార్యకర్త లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

# మత్తు జోలికి వెళ్లి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు

**-సీఐ జి.రాజేంద్రనాథ్ యాదవ్**




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : మద్యం,మాదకద్రవ్యాలు లాంటి మత్తు పదార్థాలు జోలికి వెళ్లి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ జి. రాజేంద్రనాథ్ యాదవ్ విద్యార్థులకు సూచించారు.జన విజ్ఞాన వేదిక నగర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నగరంలోని ఒకటవ రోడ్డు నందుగల పొట్టి శ్రీరాములు హైస్కూల్లో "డ్రగ్స్ వద్దు- భవిష్యత్తే ముద్దు" భారతావనికి యువతే ఆధారం అనే అంశంపై జరిగిన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సీఐ రాజేంద్రనాథ్ యాదవ్ హాజరై మాట్లాడుతూ విద్యార్థులు ఏమీ తెలియని చిన్న వయస్సులో మాదక ద్రవ్యాలను అలవాటు చేసుకుని ముక్కుపచ్చలారని బాల్యాన్ని కోల్పోతున్నారని అన్నారు.వాటికి అలవాటు పడి బాల నేరస్తులగా కారాగారంలో ఉన్న పరిస్థితుల గురించి వివరించారు. మాదకద్రవ్యాలు డ్రగ్స్,క్యాన్సర్ వీటన్నిటికీ గల సంబంధాలను,వాటి వల్ల జరిగే పరిణామాలు ,పిల్లలు, కుటుంబాలు, సమాజం, పాఠశాలలు,ఎలా నిర్వీర్యం అవుతాయో అనే అంశాలపై జిల్లా మానసిక వైద్య నిపుణులు కె.విశ్వనాథ్ రెడ్డి పిల్లలకు వివరించారు. పిల్లల్లో జరిగే మార్పులు వాటి వలన జరిగే నష్టాలు గురించి పిల్లలకు తెలియజేశారు. పిల్లలకు మానసిక సమస్యలు,మత్తు, మాదకద్రవ్యాల వలన ఇబ్బంది పడుతుంటే 1972 టోల్ ఫ్రీ నెంబర్ కి సంప్రదించి కౌన్సిలింగ్ తీసుకుని తమ భవిష్యత్తును కాపాడుకోవాలని ఆయన విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి,జెవివి రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ పి.ప్రసూన నాయకులు గాంగే నాయక్, తిరుపాల్, రామిరెడ్డి, ప్రసాద్ రెడ్డి,లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## టిడిపికి భారీ ఎదురుదెబ్బ..

### సంతే కొండాపురంలో పట్టుకోల్పోతున్న టిడిపి...

### మాజీ ఎంపీ ఆధ్వర్యంలో వైసీపీలో చేరిన టిడిపి నాయకులు



బ్రహ్మసముద్రం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని సంతే కొండాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ కి భారీ ఎదురుదెబ్బ తగిలింది. గ్రామానికి చెందిన పూజారి రామకృష్ణ కొర్లగుంట నర్సిరెడ్డి పూజారి చలపతి ఊరు ముందుల ఎర్రి స్వామి అనే నాలుగు కుటుంబాలు టిడిపిని వీడి మాజీ ఎంపీ తలారి రంగయ్య ఆధ్వర్యంలో వైసీపీ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా టిడిపిని వీడి వైసిపి తీర్థం పుచ్చుకున్న నాయకులు మాట్లాడుతూ... మా గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా టిడిపి పార్టీ కోసం కష్టపడి పని చేశామని, గ్రామంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో మారమ్మ దేవి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించనున్నారు. దీంతో టిడిపి నాయకులు ఏకపక్ష ధోరణి ఇక వ్యవహరించడం తో పవిత్రమైన దేవుని కార్యక్రమంలో రాజకీయ రంగు పులుముతుండడంతో తాము టిడిపి పార్టీ పట్ల విరక్తి చెంది, ఏకపక్ష ధోరణిని వ్యతిరేకిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరేమని వారు తెలిపారు. రాబోయే రోజుల్లో వైసీపీ పార్టీ కోసం, మాజీ ఎంపీ తలారి రంగయ్య నాయకత్వం బలపరచడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. అనంతరం మాజీ ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తున్నారని, ప్రజలలో మార్పు చెంది వైసీపీ పార్టీలోకి చేరడానికి రాష్ట్రమంతా ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాజీ ఎంపీ పేర్కొన్నారు. ప్రజలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి స్వచ్ఛందంగా చేరడం, ప్రభుత్వ అనుచరే నిదర్శనమని ఎంపీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాలబండ చంద్రశేఖర్ రెడ్డి, కొర్లగుంట రాము, మంజు జనార్ధన్ చనమల్ల నారాయణస్వామి, రామస్వామి ప్రశాంత్ మారుతి తదితరులు పాల్గొన్నారు.




## హాజరు శాతం ఎక్కువ ఉన్న విద్యార్థులకు బహుమతులు అందించిన పూర్వ విద్యార్థి

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హాజరు శాతాన్ని మెరుగుపరచడానికి రిటైర్డ్ మండల విద్యాశాఖ అధికారి 1, పాఠశాల పూర్వ విద్యార్థి పాటిల్ మల్లారెడ్డి సంవత్సరం నుండి తరగతిలో హాజరు ఎక్కువగా ఉన్న విద్యార్థులకు 6 నుంచి 10 వరకు సెక్షన్ల వారీగా ప్రోత్సాహక బహుమతులు అందిస్తున్నారు. అందులో భాగంగా జనవరి నెల పని దినాలలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకూ 100 శాతం హాజరైన 106మంది విద్యార్థులకు బుధవారం జరిగిన కార్యక్రమంలో హెచ్ఎం వెంకట ప్రసాద్ మరియు ఉపాధ్యాయ బృందం, కమిటి అధ్యక్షులు రుద్రన్న ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ పూర్వ విద్యార్థి మల్లారెడ్డి తను చదువుకున్న పాఠశాలకు బడి రుణం తీర్చుకోవాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## వారసత్వపు ఆస్తిలో వాటా ఇవ్వకుండా ఆక్రమించుకుంటున్నారు..

▸▸ మొదటి పేజీ తరువాయి

ఇందులో ఇద్దరు అన్నలు సాకేశ్వరయ్య, సాకే లోకేష్, చివరి సంతానం సాకే సరస్వతి అని తెలియజేశారు. ఇందులో మా తల్లిదండ్రులు, మా అన్నలు అందరూ మృతి చెందారని తెలిపారు. అయితే పేరూరు గ్రామంలో మా అమ్మ లక్ష్మీదేవి అమ్మకు... మా తాత శ్రీనివాసులు నాయుడు పసుపు కుంకుమల కింద సర్వేనెం. 222/2 ఉన్న నాలుగు సెంట్లు ఇంటి స్థలంను మా అమ్మ లక్ష్మీదేవమ్మకు పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించారని తెలిపారు. ఆ స్థలంపై వారి వారసులమైన మా ఇద్దరు అన్నలు సాకే ఈశ్వరయ్య, సాకే లోకేష్, సాకే సరస్వతికు సమాన హక్కులు ఉన్నాయని జిల్లా జిల్లా కలెక్టర్ ,ఎస్పీకి తెలిపారు. అయితే నా ఇద్దరు అన్నలు సాకేశ్వరయ్య, సాకే లోకేష్ ఇద్దరు మృతి చెందారని, వారసత్వపు ఇంటి స్థలం ఆస్తిలో ఎలాంటి బాగా పరిష్కారం చేసుకోలేదని సాకే సరస్వతి తెలియజేశారు. అయితే ఈ వారసత్వం ఆస్తిలో వాటా ఇవ్వకుండా.. మా పెద్ద అన్న సాకే ఈశ్వరయ్య భార్య పార్వతి, ఆమె కుమారులు డి హరి, డి ఫణిలు.. సర్వేనెం. 222/2లో ఉన్న వారసత్వపు ఇంటిని ఇటీవల నేలమట్టం చేసి.. ఆ స్థలాన్ని తమ పేరు మీద రికార్డులు మార్చుకోవాలని చేసుకోవాలని ప్రయత్నిస్తున్నారని బాధిత మహిళ సాకే సరస్వతి ఆవేదన వ్యక్తం చేశారు. వాటా ఇవ్వాలని అడిగితే.. ఆస్తిలో నీకు సంబంధం లేదనీ వారు దుర్భసలాడుతున్నారని ఆమె కన్నీటి పర్యంతం చెందారు.మా అమ్మ నుంచి వారసత్వంగా వచ్చిన ఆస్తిలో.. నాకు సమాన వాటా ఉందని, ప్రస్తుతం నా ఆరోగ్యం బాలేక, నా భర్త సంపాదన లేక కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేసింది. జిల్లా కలెక్టర్ ,ఎస్పీ, రామగిరి మండల రెవిన్యూ, పోలీస్ అధికారులు స్పందించి.. పూర్తి విచారణ జరిపి... మా వంశవృక్ష జాబితాను పరిశీలించి... వారసత్వపు నాకు ఆస్తిలో.. వాటా ఇప్పించి న్యాయం చేయాలని సాకే సరస్వతి కోరుతున్నారు.

## సర్వే నెంబర్ 40.41పట్టాదారులు విచారణకు హాజరుకండి : తహసిల్దార్ బ్రహ్మయ్య



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్లు మండల కేంద్రంలోని సర్వే నంబర్ 40.41సర్వే నంబర్లు పట్టాలు కలిగిన లబ్ధిదారులు ఫిబ్రవరి 7.8 తేదీలలో తమ ప్లాట్లు దగ్గర విచారణకు హాజరు కావాలని తహసిల్దార్ బ్రహ్మయ్య ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ బ్రహ్మయ్య మాట్లాడుతూ కనేకల్ మండలంలోని సర్వేనెంబర్ 40.41గల ఇంటి పట్టాలు రద్దయినందున ఈ లేఔట్ నందు గల ఇంటి స్థలం ఆక్రమణకు గురి అవుతున్నందున ఇంటి పట్టాలు మంజూరు కొరకు ప్రజాసంఘాలు అర్జీలు ఇస్తున్నందున రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇంటి పట్టాలు జారీలు చేయుటకు గాను ఫిబ్రవరి 7 మరియు 8వ తేదీన కనేకల్ సర్వేనెంబర్ 40.41లో రద్దయిన భూమి నందు ఆక్రమించుకున్నందున విచారణకు హాజరై సంబంధిత ప్లాటు దగ్గర పట్టాలతో ఉండి వారి అభ్యంతరాలను ధ్రువపత్రాలను అందించాలని తహసిల్దార్ బ్రహ్మయ్య తెలిపారు.

# క్యాన్సర్ పై విజయం స్క్రీనింగ్‌తో సాధ్యం

## డాక్టర్ ఈబీ దేవి, డి ఎం అండ్ హెచ్ ఓ

అనంతపురం, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా క్యాన్సర్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జిల్లా కేంద్రంలో వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నుండి తెలుగుతల్లి విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించ డము జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖఅధికారి డా. ఈ.బి. దేవి పాల్గొని ర్యాలీ నీ ప్రారంభించారు. ఈ సందర్భంగా డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఈ బి దేవి మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి నివారణకు స్క్రీనింగ్ ఎంతో ముఖ్యమని, క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, ప్రమాదకారక కారణాలు, ముందస్తు నిర్ధారణ యొక్క ప్రాముఖ్యత, ఆరోగ్యకరమైన జీవనశైలి పాటించాల్సిన అవసరం, పొగాకు మరియు మద్యం వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. , అలాగే క్యాన్సర్ వ్యాధిని ప్రారంభ దశలో గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని, ముఖ్యంగా 30 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మహిళల్లో సర్వైకల్ మరియు బ్రెస్ట్ క్యాన్సర్, పురుషులలో ఓరల్ క్యాన్సర్ వంటి వ్యాధులపై ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా డా. విష్ణు మూర్తి మాట్లాడుతూ, ఎన్.సి.డి. కార్యక్రమాల ద్వారా



జిల్లాలో క్యాన్సర్ స్క్రీనింగ్ సేవలను మరింత బలోపేతం చేస్తున్నామని, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పరీక్షలు చేయించుకోవాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యంపై అవగాహనతో పాటు జీవనశైలి మార్పులు కూడా క్యాన్సర్ నివారణలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి అవగాహన కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా కొనసాగిస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా.శశిభూషణ్ రెడ్డి జిల్లా మలేరియా అధికారి ఓబులు, డి.పి.ఎం.ఓ., శ్రీనివాసులు రెడ్డి, పరిపాలన అధికారి గిరిజ మనోహర్ , డెమో నాగరాజులు, ఎస్ ఓ మహమ్మద్ రఫీ,డిప్యూటీహెచ్ఈఓ గంగాధర్, మరియు ఫ్లోరోసిస్ విభాగం ఆంజనేయులు, జిల్లా పొగాకు నియంత్రణ సామాజిక కార్యకర్త బి. శ్రీరాములు, ఆర్ బి ఎస్ కే మేనేజర్ రజిత,ప్రేమ్, కిషోర్, మౌనిక, శశికల మరియు కార్యాలయ సిబ్బంది, పట్టణ ఆరోగ్య కేంద్ర ల ఏఎన్ఎమ్స్ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ హాస్టల్స్ వర్కర్ల పోస్టుల భర్తీలో అక్రమాలకు బాధ్యులెవరు??

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము జిల్లాలోని బీసీ సంక్షేమ వసతి గృహాల్లో ఎస్ఆర్ఆర్ ఏజెన్సీ ద్వారా కాంట్రాక్ట్ పద్దతితో గత కొన్ని నెలల క్రితం భర్తీ చేసిన పోస్టులు అవినీతి అక్రమాతో వివాదస్పదంగా మారింది. వర్కర్ల కొరత ఉన్న బీసీ హాస్టళ్లల్లో దాదాపు 20 నుంచి 22 పోస్టులను గుట్టుచప్పుడు కాకుండా.. రాజకీయ ప్రతిపతినిధుల సిపార్సుల పేరుతో ఎస్ఆర్ఆర్ ఏజెన్సీ ద్వారా భర్తీ చేశారు. అయితే ఈ పోస్టులను ఎక్కడో విజయవాడలో ఉన్న ఎస్ఆర్ఆర్ ఏజెన్సీ నిర్వాహకులు... అనంతపురము జిల్లాలో ఎలాంటి బ్రాంచ్, ప్రతినిధులు లేకుండా.. బీసీ సంక్షేమ శాఖలోని కొందరు ఉద్యోగులు, వార్డెన్లు ద్వారా అమాయాకులకు ప్రభుత్వ ఉద్యోగాలు పేరు చెప్పి.. ఏ అర్హతలు లేకుండా... లక్షలాది రూపాయిలు ముట్టచెప్పిన వారికే.. హాస్టల్స్ వర్కర్ల పోస్టులను కట్టబెట్టారు. పోస్టులు కోసం వసూలు చేసిన మొత్తంలో ఎస్ఆర్ఆర్ఆర్ ఏజెన్సీ నిర్వాహకులు, పోస్టులు చేర్పించిన వారు అందరూ వసూలు వాటాలు పంచుకున్నట్లు సమాచారం.వర్కర్ల పోస్టుల భర్తీలో అక్రమాలకు బయటకు రాకుండా... రాజకీయ ప్రజాప్రతినిధులు, ఎస్ఆర్ఆర్ ఏజెన్సీ పేర్లు వాడుతూ దాటేచేస్తున్నారు. పోస్టులో భర్తీలపై అక్రమాలపై విచారణ జరిపి..వాస్తవాలు వెలుగులోకి తెచ్చి..ఎస్ఆర్ఆర్ ఏజెన్సీను బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్లు వ్యక్తవమతున్నాయి.

# పాదయాత్ర చేపట్టిన శివ స్వాములు



పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : మండల కేంద్ర మైన పెద్దవడుగూరు లో బుధవారం గత 45 రోజు లుగా శివదీక్ష చేపట్టిన శివ స్వాములు నేడు ఇరు ముడితో శ్రీశైలం పాద యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా శివదీక్ష సేవాసమితి గురుస్వామి నాగిరెడ్డి మాట్లాడుతూ ప్రతి సం వత్సరం లాగే ఈ సంవత్సరం కూడా శివ స్వాముల పాదయాత్ర చేపట్టామని పెద్దవడుగూరు నుండి శ్రీశైలం వరకు పాదయాత్ర నిర్వహిస్తామని శివ స్వా ములతో పాటు మరికొందరు యువకులు కూడా పాదయాత్ర చేస్తారని తెలి పారు. ఈ సందర్భంగా పురోహితుడు జ్యోతిష రత్న ఆనందకు మార్ స్వా మి పాదయాత్రకు బయలుదేరిన వారికి శుభాకాంక్షలు ఆశీర్వాదాలు అందజేశారు.

# పరీక్షల వేళ విద్యార్థులకు మార్గ నిర్దేశం చేసిన సర్పంచ్ మోనాలిసా



వజ్రకరూర్, మేజర్ న్యూస్ : చదువే ఆయుధం, పరీక్షలను ధైర్యంగా ఎదుర్కోవాలి అని సర్పంచ్ మోనాలిసా విద్యార్థులకు సూచనలు చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర వసతి గృహాన్ని సర్పంచ్ మోనాలిసా బుధవారం సాయంత్రం తనిఖీ చేసి పదవ తరగతి పరీక్షలకు సిద్ధమైన విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మోనాలిసా మాట్లాడుతూ రాబోయే పదవ తరగతి పరీక్షలను ఆత్మవిశ్వాసంతో రాయాలని, సమయాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. పరీక్షలను ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవాలని క్రమబద్ధమైన అధ్యయనం సమయపాలనతో పాటు ఆరోగ్యం పై కూడా శ్రద్ధ వహించాలని ఆమె తెలిపారు. పరీక్షల సమయంలో భయం ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని, కష్టపడి చదివితే తప్పకుండా మంచి ఫలితాలు వస్తాయని ప్రతి విద్యార్థి మంచి మార్కులతో ఉత్తీర్ణులై గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి సర్పంచ్ మోనాలిసా భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు మల్లికార్జున, భాష, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల నిర్మాణాలపై లబ్ధిదారులకు అవగాహన

రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్ : పిఎంఎవై, బిఎల్సి, స్కీము కింద మంజూరైనటువంటి ఇళ్ల నిర్మాణము ప్రారం భించి త్వరలో పూర్తి చేసుకోవాలని రాయదుర్గం పట్టణంలోని 28వ వార్డు నందు బుధవారం టిడిపి నాయకులు హౌసింగ్ అధికారులు లబ్ధిదారులకు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాలను ప్రతిష్టాత్మకంగా చేపట్టబోతుందని, ప్రభుత్వం నుండి రావాల్సిన నిర్మాణ ఖర్చు మొత్తం కూడా హౌసింగ్ డిపార్ట్మెంట్ ద్వారా ఇప్పించుటకు కృషి చేస్తామని కూడా వార్డు ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ప్రభుత్వం ఇళ నిర్మాణాలపై దృష్టి సారించినందుకు లబ్ధిదారు సంతోషం వ్యక్తం చేసారని, సాధ్యమైనంత త్వరలో పూర్తి చేస్తామని కూడా తెలియజేయడమైనది. ఈ కార్యక్రమం నందు వార్డు అధ్యక్షులు కే రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి . పి గోవర్ధన్ పట్టణ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎర్రి స్వామి, మైనార్టీ నాయకుడు ఫకీర్ జావిద్ భాష, హౌసింగ్ డిపార్ట్మెంట్ కుమార్, పాల్గొని వార్డు ప్రజలకు పూర్తిగా అవగాహన కల్పించడం జరిగిందని 28 వ వార్డు టిడిపి ఇన్చార్జి పోరాళు ధనార్జన ఇళ లబ్ధిదారులకు తెలియజేశారు.

# తొలి దశలో క్యాన్సర్ వ్యాధిని గుర్తిస్తే... నయం చేసుకోవడం సులువు



## ఆమిద్యాలలో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన

ఉరవకొండ, మేజర్ న్యూస్ : క్యాన్సర్ వ్యాధి నివారణకు స్క్రీనింగ్ ఎంతో ముఖ్యమని, తొలి దశలో క్యాన్సర్ వ్యాధిని గుర్తిస్తే నయం చేసుకోవడం సులువని సిహెచ్ఓ నాగ రంగయ్య, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎస్. ఎం.డి షఫీ, సూపర్వైజర్ శేఖర్ తెలిపారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా బుధవారం మండలంలోని ఆమిద్యాలలో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రస్తుతం అనేకమంది ప్రాణాలు పోవడానికి ముఖ్యమైన వ్యాధులలో క్యాన్సర్ ప్రధానమైనదని తెలిపారు. క్యాన్సర్ రావడానికి ఎన్నో కారణాలు ఉన్నాయని, పురుషులు గుట్కా, కైని పొగాకు లాంటివి వాడడం వల్ల ఓరల్ క్యాన్సర్ వస్తుందని చెప్పారు. పొగాకు, మద్యం వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ ఎక్కువగా సోకుతున్నాయని గుర్తు చేశారు. ఎన్ సి డి సి డి సర్వేలో ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి తిరిగి క్యాన్సర్ పరీక్షలు చేస్తున్నారని, 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళ క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం, ఆలస్యం, సందేహం పడరాదని చెప్పారు. క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, ప్రమాదకారక కారణాలు, ముందస్తు నిర్ధారణ యొక్క ప్రాముఖ్యత, ఆరోగ్యకరమైన జీవనశైలి పట్ల ప్రజలకు దిశా నిర్దేశం చేశారు. ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ భవాని, ఏఎన్ఎం ఇందిర గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైతులకు పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ

## డిప్యూటీ తహసిల్దార్ భోగన్న గౌడ్



ఉరవకొండ, మేజర్ న్యూస్ : రైతులకు రాజముద్రతో పాటు పూర్తి హక్కులు కలిగిన పట్టాదారు పాసు పుస్తకాలను ప్రభుత్వం పంపిణీ చేస్తున్నట్లు, రైతుల వాటిని సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ తహసిల్దార్ భోగన్న గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని రేణుమాకులపల్లిలో రెవిన్యూ అధికారులు రైతులకు పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఉప తహసిల్దార్ భోగన్న గౌడ్ రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ పవన్ కుమార్, మండల సర్వేయర్ రత్నాకర్ బాబుతో కలిసి 56 మంది రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. ఉప తహసిల్దార్ మాట్లాడుతూ పట్టాదారు పాసు పుస్తకంలో ఎలాంటి ఫోటోలు, పార్టీ గుర్తులు ఉండకుండా కేవలం రాజముద్రలతో కూడిన పాసు పుస్తకాలను మాత్రమే ప్రభుత్వం ముద్రించి రైతులకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లు, పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

# పూర్వవిద్యార్థుల అపూర్వ సమ్మేళనం

## 11 ఏళ్ళ తరువాత కలయిక



కుందుర్పి(మేజర్ న్యూస్) మండల పరిధిలోని ఆపిలేపల్లి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో పూర్వపువిద్యార్థుల సమ్మేళన కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. 2014-15 విద్యాసంవత్సరంలో పదవతరగతి చదువుకున్న విద్యార్థులు అందరూ 11సంవత్సరాల తర్వాత పూర్వపువిద్యార్థుల సమ్మేళనశీ కార్యక్రమా న్ని ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమానికి ఆ విద్యాసంవత్సరశీలో 10వతరగతి విద్యార్థులతో పాటు వారికి బోధించిన గురువులు కలిశారు. ఈసందర్భంగా ప్రస్తుతపాఠశాల ప్రధానోపాధ్యా యులు తిమ్మప్పతో పాటు ఆరోజు పనిచేసిన గురువులశీధరిని ఘనంగా సన్మానిచారు. పూర్వపు విద్యా ర్థులందరూ కలసి ఆనందశీగా పండుగలా జరుపుకోన్నారు. పలువురు మాట్లా డుతూ గతమన్నది నాస్తికాదు! ఓనేస్తమా అది భావి తరాలకు ఆస్తిఅన్నారు. ఈకార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు మోహన్, హనుమంతరా యుడు, భద్రి,హరీష్, హరి, గురుప్రసాద్, రాజకుమార్,,అశ్విని, భార్గవి, రఫియాభాను, శ్రీకన్య, సాయికుమార్, శివ కుమార్, రాజు, ఆరుణ్, కుమార్, నగేష్, గౌసియా బాను, ప్రవీణ, వందన, దివ్య, అంజినమ్మ, నిర్మల, లత, సునీత, ప్రస్తుతపాఠశాల సిబ్బంది, లక్ష్మన్న, జయశ్రీ, పరమేశ్వరలు పాల్గొన్నారు.

# డిఎస్పి సయ్యద్ మహమ్మద్ బాషాని కలిసిన

## -దళిత గిరిజన ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ రవి రాజు



గార్లదిన్నె మేజర్ న్యూస్ : అనంతపురం మహిళ పోలీస్ స్టేషన్ డిఎస్పి సయ్యద్ మహమ్మద్ భాషా కి దళిత గిరిజన సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించడం జరిగింది. పోలీస్ డిపార్ట్మెంట్లో ఉత్తమ సేవలు అందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేక సమస్యలను పరిష్కరిస్తూ ప్రజల యొక్క మన్ననలు పొందినా డని చైర్మన్ రవి రాజు కొనియాడారు. ఈ కార్యక్రమంలో నెరమెట్ల ఎల్లన్న. వెంకటాపురం చంద్ర. నగేష్. పెద్దరాజు విశ్వనాథ్. సంజీవులు. పాల్గొన్నారు.

# మొక్కజొన్న పంటకు విత్తనశుద్ధి తప్పనిసరి

గార్లదిన్నె మేజర్ న్యూస్ : రైతులు మొక్కజొన్న విత్తనం వేసే ముందు తప్పని సరిగా విత్తన శుద్ధి చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్ అన్నారు. రబీ సీజన్లో మండలం నందు అధిక మొత్తంలో మొక్కజొన్న, శనగ పంటలు సాగవుతున్నట్లు అయిన తెలిపారు. అనం తరం మొక్కజొన్న లో ప్రస్తుతం తీసుకోవలసిన సమగ్ర సస్యరక్షణ చర్యల గురించి రైతులకు అవగాహన కల్పించారు. మొక్కజొన్న విత్తనం వేసే ముందు రైతులు తప్పనిసరిగా విత్తన శుద్ధి చేసుకొ "వాలని, ఒక కేజీ మొక్కజొన్నలకు 6ఎంఎల్ ఫోర్టెంజా డుయో మందు ద్రావణాన్ని కలుపుకొని విత్తన శుద్ధి చేసుకోవాలని తెలిపారు.

# సుస్థిర వ్యవసాయ ఉత్పత్తులను పెంచేందుకు చర్యలు

## ఏడిఏఎస్ సత్యనారాయణ



విడపనకల్, మేజర్ న్యూస్ : సుస్థిరమైన వ్యవసాయ ఉత్పత్తులు పెంచాలన్నదే ప్రభుత్వం లక్ష్యమని ఏడిఏ ఎస్ సత్యనారాయణ తెలిపారు. మండలంలోని ఉండబండ గ్రామంలో ఏవో హెచ్. పెన్నయ్య ఆధ్వర్యంలో రైతులకు వర్షాధార ప్రాంతాల అభివృద్ధి పథకంపై అవగాహన కల్పించారు. ఏడిఏ ఎస్ సత్యనారాయణ మాట్లాడుతూ వ్యవసాయం, ఉద్యాన పంటలు, పశు సంపద, సేంద్రియ వ్యవస్థాయం అనుసంధానంతో రైతులు నికరంగా రాబడి వచ్చే విధంగా పంటలను సాగు చేయాలని సూచించారు. రైతులకు వర్మీ కంపోస్ట్, పచ్చి రొట్టె ఎరువులు వాడకం, వాటి ఉపయోగాలు, గొర్రెల పెంపకం పట్ల పథకం పూర్తిస్థాయి అవగాహన కల్పించి తన వంతు తోడ్పాటు అందిస్తుందన్నారు. ఈ పంట నమోదు ఈ నెల 20వ తేదీ లోపు పూర్తి చేయాలని, గ్రామంలోని ప్రతి రైతుకి ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించాలని సూచించారు. రాబోవు సీజన్లో రైతుల స్వయంగా పొలాల్లో నిలుచుని ఏపీ ఐఎంఎస్ యాప్ ద్వారా ఈ పంట నమోదు చేసుకునే వెసులుబాటు తీసుకొస్తున్నట్లు గుర్తు చేశారు. ప్రతి రైతుకు ఏపీ ఐ ఎం ఎస్ యాప్ వినియోగంపై అవగాహన కల్పించాలని వ్యవసాయ సిబ్బందికి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ కైలాసనాద్, గ్రామ ఉద్యాన సహాయకురాలు మీనాక్షి, తెదేపా నాయకులు వన్నూరు స్వామి, సుధాకర్, శ్రీనివాసులు, వంద్రప్ప గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా క్యాన్సర్ దినోత్సవం



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : ప్రాథమిక అరోగ్య కేంద్రం బొమ్మనహాల్ వైద్యాధికారి డా చల్లా శ్రీలక్ష్మి తన సిబ్బందితో కలసి స్థానిక జూనియర్ కాలేజి నీ సందర్శించి ప్రపంచ కేన్సర్ దినోత్సవాన్ని జరుపుకున్నారు, విద్యార్థిని విద్యార్థులకు క్యాన్సర్ పైన అవగాహన కల్పించి, క్విజ్ పోటీ నిర్వహించారు. పోటీలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి కె కవిత, రెండవ బహుమతి అక్షయ, మూడవ బహుమతులు అందజేశారు. వైద్యాధికారి వంటశాల సందర్శించి విద్యార్థులకు భోజనాలను పరిశీలించారు. ప్రిన్సిపల్ హనుమంతు నాయక్ కు తగు సూచనలు, సలహాలు ఇవ్వడమైనది. అలాగే స్పర్శ్ కార్యక్రమము నిర్వహించారు. స్పర్శ్ కార్యక్రమంలో భాగంగా వెలుగు ఆఫీసులో వెలుగు కార్యకర్తలకు స్పర్శ్ కార్యక్రమంపై అవగాహన కల్పించి కలెక్టర్ సందేశాన్ని, సర్పంచ్ సందేశాన్ని చదివి వినిపించి, ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎన్. ఈశ్వరయ్య, హెల్త్ సూపర్వైజర్ రుక్మిణీ, ఎంఎల్ హెచ్.పి నాగమణి, మలేరియా కార్యకర్త భీమా, ఏఎన్ఎం భాగ్యశ్రీ ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తిరుమల లడ్డు కల్తీ వైసీపీ అమానుష చర్య..

## జనసేన జిల్లా కార్యదర్శి సిద్దు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : కోట్లాది భక్తులు మహా ప్రసాదంగా భావించే తిరుమల లడ్డు ప్రసాదాన్ని కల్తీ వైసిపి చేసిన అమానుష చర్యని జనసేన జిల్లా కార్యదర్శి సిద్దు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడాదిపాటు అన్ని అంశాలను నిశితంగా విచారించిన సిట్ అసలు పాలు పెరుగు వెన్న లేకుండా ఎలా నెయ్యి సరఫరా చేశారని, నివ్వరపోయిందన్నారు. ఇంత పెద్ద మహా పాపం చేసిన జగన్ బ్యాచ్ తిరిగి ఎదురు దాడి చేయడం సిగ్గుచేటు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై వైసిపి నాయకులు అవాకులు చవాకులు పేలితే జన సైనికులు తిప్పి కొడతారని సిద్దు హెచ్చరించారు.

# జేఎన్టీయూఏ విసి ఆచార్య హెచ్ సుదర్శన్ రావుకు ఘనసత్కారం

**సేవలను కొనియాడిన రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య, ఓ ఎస్ డి ఆచార్య ఎన్. దేవన్న**



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం ఉపకులపతి కాన్ఫ రెన్స్ హాలు లో బుధవారం పదోన్నతి పొందిన కళాశాల భోధనేతర సిబ్బంది అద్వర్యంలో ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య, ఓ ఎస్ డి ఆచార్య ఎన్. దేవన్న లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు మాట్లాడుతూ.. యూనివర్సిటీ అభివృద్ధి కి ఉద్యోగుల పాత్ర చాలా కీలకమని తెలుపుతూ అందరికి అన్ని విధాలుగా అందుబాటులో ఉండి విద్యాభివృద్ధికి కృషి చేస్తానని, యూనివర్సిటీ అబివృద్ధికి అందరి తోడ్పాటుతో కలిసి పని చేసి యూనివర్సిటీ ని ఉన్నత స్థాయి కి తీసుకెల్లుధామని తెలిపారు. అనంతరం రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య మాట్లాడుతూ.. ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు సౌమ్యులు, మృద స్వభావి, ముక్కు సూటి మనిషి, నిగర్వి, నిబద్ధత కలిగిన వ్యక్తి అని కొనియాడారు. ఆచార్య హెచ్. సుదర్శన రావు యూనివర్సిటీలో రెక్టారు గా, డైరెక్టర్ గా అనేక పదవులు చేపట్టి విశ్వవిద్యాలయాన్ని ఉన్నతమైన స్టితికి తీసుకెళ్ళడంలో ముఖ్య మైన పాత్ర పోషించారని తెలిపారు. కళాశాలలో సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో సీనియర్ ఆచార్యులు, అనేక పేటెంట్స్ ను, అవార్డ్స్ ను సాధించారని తెలిపారు. అయన దగ్గర మూర్తిభ వించిన సౌమ్యతను, నిబద్ధతను అందరు నేర్చుకోవాలని, విశ్వవిద్యాలయానికి అనుభవజ్ఞులైన ఇలాంటి ఉపకులపతి మన యూనివర్సిటీ కి రావడం మన అదృష్టం అని తెలిపారు. ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, అందరి సహకారం తో యూనివర్సిటీని, కళాశాలను ఉన్నత పథంలో నడిపిస్తామని ఆకాంక్షించారు. ఈ సందర్బంగా ఓఎస్డి ఆచార్య ఎన్. దేవన్న మాట్లాడుతూ.. ఆచార్య హెచ్. సుదర్శన రావు ఉన్నతమైన విద్యను అభ్యసించి 42 సంవత్సరాల తన భోధన, పరిశోధన అనుభవంతో మంచి సంస్కరణలు తీసుకొచ్చారని, ముందు యూనివర్సిటీ ని విజయపథంలో నడిపించగలరని ఆకాంక్షించారు. అనంతరం ఆచార్య హెచ్. సుదర్శన రావు ని పదోన్నతి పొందిన కళాశాల భోధనేతర సిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో ఏఆర్ లు సాకే నాగభూషణ, మురళి మోహన్ రావు, లింగప్ప, పదోన్నతి పొందిన వారు, భోధనేతర సిబ్బంది, ఔట్సోర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన విద్యాంజలి శిక్షణ కార్యక్రమం

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరం అని సమగ్ర శిక్ష అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ వేణుగోపాల్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం విద్యా మంత్రిత్వశాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విద్యాంజలి కార్యక్రమం లో జిల్లాలోని ప్రతి ప్రభుత్వ పాఠశాల తప్పని సరిగా నమోదు చేసుకోవాలని ఆయన తెలియజేశారు. బుధవారం కొర్రపాడు రీజియన్ ట్రైనింగ్ సెంటర్ లో విద్యాంజలి కార్యక్రమం పై జిల్లా స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష సీఎంఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. విద్యంజలి పోర్టల్ అనేది ప్రభుత్వ పాఠశాలల కు మరియూ దాతలకు మధ్య వారధిగా పనిచేస్తుందని అలాగే పాఠశాలలకు అవసరమైన మౌలిక వసతులు విద్యా సంబంధిత సేవలకు సంబంధించి కలిపి దాదాపు 100 కు పైగా అంశాలను విద్యాంజలి పోర్టల్ లో ప్రధానోపాధ్యాయులు నమోదు చేయడం ద్వారా దేశం లోని ప్రముఖ కార్పొరేట్ కంపెనీలు స్వచంద సంస్థలు పూర్వ విద్యార్థులు నేరుగా పాఠశాలలకు సహాయం అందించేందుకు అవకాశం ఉందని చెప్పారు. అలాగే కళీబదూరు ఎంఈఓ 2 మాస్టర్ ట్రైనర్ మదన్ మోహన్ మాట్లాడుతూ.. కొంతమంది మోసగాళ్ళు విద్యంజలి పేరుతో నిరు ద్యోగులను మోసం చేస్తున్న ట్లు చూస్తున్నాము. కావున ప్రధానోపాధ్యా యులు అప్రమత్తంగా ఉండాలని తెలియచేశారు. అలాగే ఆర్డిటి స్వచంద సంస్థ ప్రతినిధి రామాంజనేయులు మాట్లాడుతూ.. తమ సంస్థ ద్వారా అందించిన సహాయాల గురించి తెలియచేశారు. అసిస్టెంట్ ఏ ఎమ్ ఓ పనిరాజు మాట్లాడుతూ విద్యంజలి అనేది పూర్తిగా స్వచంద సేవతో కూడిన కార్యక్రమం అని దానికి దాతల నుంచీ సహకారం అందుకోవాలని ప్రధానోపాధ్యాయుల కు తెలియజేశారు. మాస్టర్ ట్రైనర్ లు గా వ్యవహరించిన గోవర్ధన్, రంగనాయకులు విద్యాంజలి పోర్టల్ సాంకేతిక అంశాలను వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో 31 మండలాల నుంచి ఎంఈఓ 2 లు క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు రిసోర్స్ పర్సన్స్ లు ఎన్జీవో ప్రతినిధులు పాల్గొన్నారు.

# సూసైడ్ నోట్‌తో అదృశ్యమైన మెడికల్ విద్యార్థిని?

**మూడు గంటల్లో ప్రాణం కాపాడిన అనంతపురం 2 టౌన్ సీఐ శ్రీకాంత్!!**



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : ఆసుపత్రి ప్రాంగణంలో ఒక్కసారిగా అలజడి నెలకొంది. మూడో సంవత్సరం మెడిసిన్ చదువుతున్న ఓ యువతి "నేను చనిపోతున్నాను... నన్నెవరూ వెతకవద్దు" అంటూ సూసైడ్ నోట్ రాసి అదృశ్యమవడం కలకలం రేపింది. తల్లిదండ్రులకు మెసేజ్ పంపిన అనంతరం ఆమె ఫోన్ స్విచ్ ఆఫ్ కావడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. వెంటనే బళ్లారి నుంచి అనంతపురం చేరుకున్న తల్లిదండ్రులు అనంతపురం రెండో పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రెండో పట్టణ సీఐ శ్రీకాంత్ యాదవ్ ప్రత్యేక బృందాలతో లోతైన దర్యాప్తు ప్రారంభించారు. యువతీ మూడో సంవత్సరం మెడిసిన్ విద్యార్థిని కాగా, నాలుగో సంవత్సరం చదువుతున్న మరో మెడికల్ విద్యార్థితో ప్రేమ సంబంధం ఉన్నట్టు దర్యాప్తులో వెలుగులోకి వచ్చింది. అయితే అతడిని విచారించినా ఎటువంటి అనుమానాస్పద విషయాలు బయటపడలేదు. ఇదిలా ఉండగా, "నేను చనిపోతాను... నా శవం కూడా ఎవరికి దొరకనివ్వను" అని సూసైడ్ లెటర్‌లో రాయడం తల్లిదండ్రులను తీవ్ర వేదనకు గురిచేసింది. మొత్తం అనంతపురం నగరాన్ని జల్లెడ పట్టిన పోలీసులు, మొబైల్ ట్రాకింగ్ ఆధారంగా కీలక సమాచారం సేకరించారు. చివరకు నగర శివారులోని ఓ పార్కు వద్ద యువతి ఉన్నట్టు గుర్తించిన సీఐ శ్రీకాంత్ బృందం, వేగంగా అక్కడికి చేరుకుని యువతిని సురక్షితంగా అదుపులోకి తీసుకున్నారు. మూడు గంటల వ్యవధిలోనే యువతి ప్రాణాలను కాపాడడం పోలీసుల చాకచక్యానికి నిదర్శనంగా నిలిచింది. తల్లిదండ్రులతో మాట్లాడినప్పుడు, యువతి వారం రోజులుగా మానసికంగా తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నట్టు కుటుంబ సభ్యులే వెల్లడించారు. ఎంతో కష్టపడి మెడిసిన్ సీటు సంపాదించి, డాక్టర్ కావాలన్న లక్ష్యంతో చదువుతున్న యువతి ఈ స్థాయిలో మానసిక వేదనకు గురికావడం ఆందోళన కలిగించే అంశమని పోలీసులు పేర్కొన్నారు. పూర్తిస్థాయి విచారణ అనంతరం యువతిని తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ ఘటనతో తల్లిదండ్రులతో పాటు పోలీసులు కూడా ఊపిరి పీల్చుకున్నారు. ఈ మిస్సింగ్ కేసును అత్యంత వేగంగా ఛేదించి యువతి ప్రాణాలను కాపాడిన రెండో పట్టణ సీఐ శ్రీకాంత్ యాదవ్ను జిల్లా ఎస్పీ శ్రీ జగదీష్ ప్రత్యేకంగా అభినందించారు. మెడికల్ విద్యార్థుల్లో పెరుగుతున్న మానసిక ఒత్తిడిపై సమాజం, విద్యా సంస్థలు మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఈ ఘటన స్పష్టం చేస్తోంది.

# పుష్పాను తలపిస్తున్న మైనింగ్ మాఫియా

▸▸ మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా వారు ఎటువంటి అనుమతులు లేకుండా తవ్విన ముడి ఖనిజాన్ని, ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ ఉషారాణి మాట్లాడుతూ ఎటువంటి అనుమతులు పొందకుండా భూగర్భ ఖనిజాన్ని వెలికి తీసిన భూమి యజమానులైన శివప్రసాద్ నాయుడు మరియు శ్రీనివాసులకు వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. క్షేత్రస్థాయిలో మైనింగ్ మాఫియా పనులు చూస్తూ ఉంటే వారి పనులు పుష్ప సినిమాను తలపిస్తున్నాయి మంగళవారం ఉదయం ఉన్న యంత్ర సామాగ్రి బుధవారం ఉదయానికి లేవు వారి క్షేత్రస్థాయి పనులు ఎలా ఉంటాయో అవగతమవుతోంది. ఈ సందర్భంగా ఈ అక్రమ మైనింగ్ ఆపే శక్తి అధికారులకు ఉందా అని ప్రజలు అనుకుంటున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ ప్రజాధనాన్ని ఈ విధంగా దోచుకుంటున్న మైనింగ్ మాఫియాను అధికారులు ఏ విధంగా అడ్డుకుంటారో వేచి చూడాల్సిందే. ఈ కార్యక్రమంలో మైనింగ్ శాఖ అధికారులు రాయల్టీ ఇన్స్పెక్టర్ కవిత. మైనింగ్ సర్వేయర్ ఉమాదేవి మరియు రెవెన్యూ శాఖ అధికారులు తాసిల్దార్ ఉషారాణి వీఆర్వో సుదర్శన్ రెడ్డి. మరియు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మన ఆస్తిపై మనకే హక్కు ఉండాలి

**– రైతులకు నూతన పాసు పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె**



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రైతన్నలకు జారీ చేస్తున్న నూతన పాసు పుస్తకాల ద్వారా మెరుగైన సేవలు అందుతాయని మన ఆస్తిపై మనకే హక్కు ఉండేలా చర్యలు చేపట్టడం జరిగిందని పుట్టపర్తి నియోజకవర్గం శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి డివిజనల్ అధికారి ఆర్ డి ఓ సువర్ణ తెలిపారు. మండలంలోని వంకరకుంట, గోపేపల్లి గ్రామాల్లో మండల రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి , మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఆర్డీవో సువర్ణ చేతుల మీదుగా రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు భూ హక్కులకు శాశ్వత భద్రత కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, పారదర్శకంగా సాగుతున్న ఈ ప్రక్రియ రైతులకు ఎంతో ఉపయోగకరం అని తెలిపారు. రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాల ద్వారా భూ వివాదాలకు ముగింపు పలికి, రైతులకు న్యాయం చేకూర్చేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకొందన్నారు. పట్టాదారు పాసు పుస్తకాల ద్వారా బ్యాంకు రుణాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు సులభంగా పొందే అవకాశం రైతులకు లభిస్తుందని వివరించారు. గోపే పల్లి గ్రామంలోని రైతులు గతంలో రీ సర్వేలో జరిగిన తప్పులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఎమ్మెల్యే సూచన మేరకు ఆర్డీఓ ప్రత్యేక అధికారులతో రీ సర్వే నిర్వహించి సమస్యలను పరిష్కరిస్తామని గ్రామస్తులకు తెలిపారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ రైతు సంక్షేమం, భద్ర తే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. మన ఆస్తిపై మనకి మాత్రమే హక్కు ఉండేలా రాజముద్ర తో కూడిన పట్టా దారు పాసు పుస్తకాలు ప్రభుత్వం పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని, తమ భూమి యొక్క వివరాలు ఆన్లైన్లో చూసుకునే విధంగా ఇందులో క్యూఆర్ కోడ్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి రైతుకూ ప్రభుత్వ పథకాలు అందేలా ఈ కొత్త పాసుపుస్తకాన్ని ప్రభుత్వం రూపొందించిందని తెలిపారు. భూమిపై హక్కు ఉన్న ప్రతి రైతు ఎలాంటి వివాదాలు లేకుండా గర్వంగా జీవించేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలియ జేశారు. ఇలాంటి ప్రభుత్వానికి ప్రజలు ఎల్లవేళలా అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఆర్డీఓ సువర్ణ మాట్లాడుతూ రైతులకు వారి వారి భూములపై వారికి హక్కులు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పట్టాదారు పాసు పుస్తకాలు రైతులకు ఆర్థిక భరోసా కల్పించడంలో కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మనోజ్ కుమార్ రెడ్డి, వీఆర్వోలు.స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు రైతులు పాల్గొన్నారు.

# సిబిల్ స్కోర్ బాగుంటేనే పెళ్లి

**రూ. 10కోట్ల ఆస్తి... 2 లక్షల జీతం...**
**అయినా పెళ్లి ఆగింది!!**

**అనంతపురం జిల్లా సింగనమల నియోజకవర్గంలో యువకుడి పెళ్లిని ఆపేసిన సిబిల్ స్కోర్!!**

**ఆస్తి కాదు... బాధ్యత ముఖ్యం!**
**సిబిల్ స్కోర్ కారణంగా చెడిపోయిన పెళ్లి సంబంధం!!**

**అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని!!**
**సిబిల్ స్కోర్‌తో ఆగిపోయిన పెళ్లి!!**




**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్:** సింగనమల నియోజకవర్గానికి చెందిన ఓ పెద్ద అసామి, కుటుంబంలో పెళ్లి సంబంధం చివరి దశలో అనూహ్యంగా చెడిపోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఒకే ఒక్క కొడుకు, బెంగళూరులో సాఫ్ట్వేర్ ఉద్యోగం, నెలకు సుమారు రెండు లక్షల రూపాయల జీతం, పది కోట్లకు పైగా ఆస్తి ఉన్న కుటుంబం నుంచి, పెళ్లి సంబంధం కడప జిల్లాకు చెందిన ఓ ఉన్నత కుటుంబంతో కుదిరింది. పెళ్లి సంబంధంలో భాగంగా అబ్బాయి ఉద్యోగం, జీతం, ఆస్తి వివరాలన్నీ చూసిన పెళ్లికూతురు తరపు వారు మొదట సానుకూలంగా స్పందించారు. అయితే చివరి దశలో "సిబిల్ స్కోర్ బాగుంటేనే పెళ్లి" అనే షరతు పెట్టడం కథను మలుపు తిప్పింది. పూర్తిస్థాయి నిర్ధారణ లేకుండానే అబ్బాయి ఫోన్ నెంబర్ ఆధారంగా అతడి సిబిల్ స్కోర్‌ను పెళ్లికూతురు తరపు వారు పరిశీలించారు. ఈ పరిశీలనలో గతంలో ఈఎంఐలు సకాలంలో చెల్లించకపోవడంతో కొన్ని క్రెడిట్ కార్డులు బ్లాక్ కావడం, లోన్ అప్రూవల్స్ క్యాన్సిల్ కావడం వెలుగులోకి వచ్చింది. తల్లిదండ్రులకు తెలియకుండా తన అవసరాల కోసం ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలలో రుణాలకు అప్లై చేసిన అబ్బాయి, ఉద్యోగం కోసం ఇబ్బందులు పడి డబ్బులు కట్టలేకపోయిన విషయాలు బయటపడటంతో పెళ్లికూతురు కుటుంబం తీవ్రంగా ఆలోచించింది. "మేము పల్లెటూరి రైతులమే కావచ్చు... కానీ ఆర్థిక బాధ్యత లేని వ్యక్తికి పిల్లనివ్వడం సరైంది కాదు" అంటూ వారు పెళ్లి సంబంధాన్ని ఖరాఖండిగా తిరస్కరించారు. "సిబిల్ స్కోర్ సరిగా మెయింటైన్ చేయలేని వ్యక్తి, భవిష్యత్తులో కుటుంబం, ఆస్తులను ఎలా కాపాడతాడు? అవసరమైతే ఆస్తులను అమ్మకుండా ఉంటాడనే గ్యారెంటీ ఏముంది?" అని స్పష్టంగా తెలియజేశారు. పెళ్లి ఎందుకు చెడిపోయిందో తెలియని వరుడు కుటుంబం మొదట అయోమయంలో పడింది. మధ్యవర్తుల ద్వారా అసలు విషయం తెలిసేలోపు చాలా సమయం పట్టింది. కారణం తెలిసిన తర్వాత వరుడు కుటుంబం అవాక్కయింది. "ఒకే ఒక్క కొడుకు... పది కోట్ల ఆస్తి ఉంది... ఏ లోటు ఉండదు" అంటూ ఎంత నచ్చజెప్పినా పెళ్లికూతురు కుటుంబం మాత్రం వెనక్కి తగ్గలేదు. ఈ వ్యవహారంపై వరుడు ఆవేదన వ్యక్తం చేస్తూ, "సిబిల్ స్కోర్‌కు పెళ్లికి ఏంటి సంబంధం? నేను ఎవరినీ మోసం చేయలేదు. ఇబ్బందుల్లో అప్పు తీసుకున్నాను అంతే" అని కన్నీటితో చెప్పాడు. అయితే ఈ సంఘటన ఇప్పటి పెళ్లిళ్లలో ఆస్తికంటే ఆర్థిక బాధ్యతే ముఖ్యమన్న సందేశాన్ని మరోసారి చాటుతోంది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు మరెన్నో చూడాల్సి వస్తాయా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

# ఏకీకృత కుటుంబ సర్వేను పరిశీలించిన జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్



**శ్రీ సత్యసాయిజిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** కొత్త చెరువు గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామ సచివాలయం కొత్తచెరువు-2 ను శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ బుధవారం సందర్శించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏకీకృత కుటుంబ సర్వే ప్రభుత్వ సేవలను క్రమబద్ధీకరించడానికి గృహ సమాచారాన్ని నవీకరించడం లక్ష్యంగా ఇంటింటికీ వెళ్లి డిజిటల్ డేటా సేకరణ కార్యక్రమం లో స్వయంగా పాల్గొని సర్వే చేసి, ఒక కుటుంబం దగ్గర సర్వే చేయడానికి ఎంత సమయం పడుతుంది అని తెలుసుకొని ముందుగానే కావలసిన డాక్యుమెంట్స్ అన్ని చూసుకొని సర్వే చేసుకోవాల్సిందిగా త్వరితగతిన ఒక సచివాలయం ఉద్యోగి ఒక రోజుకు 10 గృహాలు సర్వే చేయాల్సిందిగా తెలియజేశారు. అలాగే కలెక్టర్ కొత్తచెరువు-2 సచివాలయం 1,2 వ క్లస్టర్ నందు సాకే సాయమ్మ కుటుంబమును సర్వే చేయగా సర్వే చేసిన వారికి స్థలం లేదని, ఇల్లు లేదని తెలపడంతో స్థలం మంజూరు చేయవలసిందిగా తహశీల్దార్ కి ఇల్లు నిర్మించుకోవడానికి హౌసింగ్ లోన్ మంజూరు చేయవలసిందిగా కొత్తచెరువు ఎం.పీ.డీ.వో కి ఆదేశించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటింటికి వెళ్లి ఫ్యామిలీ సర్వే పక్కాగా చేపట్టాలి

**– ఇంచార్జ్ జెడ్పి సీఈవో వెంకటసుబ్బయ్య**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేలో ఎలాంటి తప్పులు దొర్లకొండా పంచాయతీ అధికారులు, సిబ్బంది ఇంటింటికి వెళ్లి .. పక్కాగా చేపట్టాలని ఇంచార్జ్ జెడ్పీ సీఈవో వెంకటసుబ్బయ్య, అనంతపురం డిడిఓ సూచించారు. బుధవారం అనంతపురం రూరల్ మండలం ఉప్పరపల్లి గ్రామపంచాయతీలో జరుగుతున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ను వారు ఇంటింటికి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అందించడం కోసమే యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ఇంటింటికి వెళ్లి పంచాయితీ సిబ్బంది వేగంగా చేపట్టాలని, సర్వేలో ప్రతి కుటుంబం ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆదాయం, తదితర వివరాలను పక్కగా నమోదు చేసి గడువులోగా సర్వే పూర్తి చేయాలని వారు ఆదేశించారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ అభివృద్ధి అధికారి వర్ల శంకర్, పంచాయతీ సిబ్బంది, కంప్యూటర్ ఆపరేటర్ శివ, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కందికుంటకు ఏపీ ఎన్జీవో ఉద్యోగుల వినతి



**కదిరి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి రావలసిన పీఆర్సీ, డి ఏ లు, సరెండర్ లీవులు దాదాపుగా రూ. 35 వేల కోట్లు బకాయిలు గురించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కె.ఆర్. సూర్యనారాయణ, ఆదేశాల మేరకు ఈ నెల 2వ తేదీ నుంచి 9 తేదీ వరకు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గ శాసనసభ్యుల కు వినతి పత్రం ఇవ్వాలని ఆదేశించారు. అందులో భాగంగా బుధవారం కదిరి శాసన సభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ ని మర్యాద పూర్వకంగా కలిసి ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు గురించి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వినయ్ మోహన్ , సత్యసాయి జిల్లా అధ్యక్షులు భాస్కర్ రెడ్డి జిల్లా కమిటీ అడ్వైజర్ శ్రీ ఫకృద్దీన్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ లోకేశ్వర్ రెడ్డి కదిరి తాలూకా యూనిట్ అధ్యక్షులు రాయసం హరిప్రసాద్, తాలూకా కార్యదర్శి సుధాకర్, డాక్టర్ హుసేన్, డాక్టర్ హరిత, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజలకు వైద్య ఆరోగ్య శాఖ
# అపరిమితమైన సేవలు అందించాలి

**పీహెచ్సీ, యూపీహెచ్సి వైద్యాధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం**



**శ్రీ సత్యసాయి జిల్లాబ్యూరో, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ కలెక్టర్ కార్యాలయం నందు జిల్లాలోని పీహెచ్సీ, యు పి హెచ్ సి లలో పనిచేస్తున్న వైద్యాధికారులతో సమీక్ష, సమావేశం ఏర్పాటు చేశారు. ప్రతి సమావేశం కు అసిస్టెంట్ డైరెక్టర్ డియర్ ఎంజీ ఎస్ అధికారి హాజరు తప్పక కావాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో బ్లడ్బ్యాంక్ కు కావాల్సిన అన్ని సదుపాయాలను అమృతాలని డిజిహెచ్సికి ఆదేశించారు. వీలైనంత త్వరగ ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని చూడాలన్నారు.జిల్లా లో మాతృ,శిశు మరణాలు తగించాలని, ప్రజాలకు వైద్య ఆరోగ్య శాఖ అపరిమితమైన సేవలు అందించాలని సూచించారు.జిల్లాలో వ్యాధి నిరోధక టికాల కార్యక్రమం విస్తృతంగా చేపటాలని వారం వారంను టీకా వారం గా డ్రైవ్ చేపట్టాలని 100 శాతం టార్గెట్ రీచ్ కావాలని కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఆదేశించారు. ఈ సమావేశంలో డీఎం అండ్ హెచ్ ఓ ఫై రోజాబేగం, డి వై డి ఎం అని హెచ్ ఓ, ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ అధికారి శ్రీదేవి, ఐసిడిఎస్ పిడి ప్రమీల, డెమో అధికారి, జిల్లా వైద్య అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో మరిన్ని తపాలా సేవలు

**- పోస్టల్ సూపరిండెంట్ రెడ్డి భాషా**

ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్: తపాల సేవలు ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు హిందూపురం సూపరిండెండెంట్ రెడ్డి భాషా పేర్కొన్నారు. బుధవారం ధర్మవరంలోని హెడ్ పోస్ట్ ఆఫీస్ నందు తపాలా సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. హిందూపురం తపాలా సూపరిండెంట్ గా బాధితులు తీసుకున్న తర్వాత మొదటిసారిగా ధర్మవరం విచ్చేసిన రెడ్డి భాషా మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు కావలసిన సేవలను తపాల ద్వారా అందించేందుకు సిబ్బంది కృత నిశ్చయంతో పని చేస్తున్నారన్నారు. ప్రధాన సేవలైన పోస్టల్ బీమా, ఆధార్, సుకన్య సమృద్ధి యోజన ఖాతాలు, విశ్వకర్మ పార్సిల్లు, పొదుపు ఖాతాలు, తపాల శాఖ అభివృద్ధికి సిబ్బంది సైతం పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. తపాలా శాఖ సేవలు కోరి వచ్చే ఖాతాదారులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకుని సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.



**పలువురు ఉద్యోగులకు సత్కారం..**

ఖాతాదారులకు, ప్రజలకు మంచి సేవలు అందించిన ఉద్యోగులను సూపరిండెండెంట్ రెడ్డి భాషా, ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో కూడా మీ సేవలు ఇలాగే కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ శాఖ ఏ ఎస్ పి మల్లికార్జున, ఐ పి రాజేష్, హెడ్ పోస్ట్ మాస్టర్ జి. భాను కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇన్సూరెన్స్ మేళా, ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

**-పోస్టల్ సూపరింటెండెంట్ ఎస్.పీ రెడ్డి భాషా**

తాడిమర్రి మేజర్ న్యూస్ ;- మండల ప్రజలు ఇన్సూరెన్స్ మేళా మరియు ఆధార్ ప్రత్యేక క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని హిందూపురం డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ ఎస్.పీ. రెడ్డి భాషా కోరారు. తాడిమర్రి పోస్టల్ కార్యాలయంలో నిర్వహించిన పోస్టల్ ఉద్యోగుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ మల్లికార్జున, ధర్మవరం ఐపీఓ రాజేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ నెల 18, 19, 20 తేదీలలో నిర్వహించనున్న ఇన్సూరెన్స్ యోధ డ్రైవ్ గురించి ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని, తద్వారా వారి కుటుం బాలకు ఆర్థిక భద్రత కల్పించేలా పనిచేయాలని తాడిమర్రి పోస్టల్ ఉద్యోగులకు ఆయన దిశానిర్దేశం చేశారు. అలాగే ఈ నెల 9, 10, 11 తేదీలలో తాడిమర్రి పోస్టాఫీసులో నిర్వహించనున్న ఆధార్ స్పెషల్ క్యాంపులో నిర్దేశిత రుసుము చెల్లించి ఆధార్ సంబంధిత సేవలను పొందవచ్చని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా విధుల్లో ప్రతిభ చూపిన పోస్టల్ ఉద్యోగి శ్రీకాంత్ నాయక్ ను పోస్టల్ అధికారులు అభినందించారు.



# విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి ఉన్నత స్థానాలను చేరుకోవాలి

**-ప్రొఫెసర్ శంకర్ శేఖర్ రాజు**

రాప్తాడు మేజర్ న్యూస్ :ఇంజనీరింగ్ విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి ఉన్నత స్థానాలను చేరుకోవాలని జేఎన్టీయూఏ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ పులివెందుల గణిత శాస్త్ర విభాగ ప్రొఫెసర్ శంకర్ శేఖర్ రాజు అన్నారు . ఎస్ వి ఐ టి కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ ఫలితాలను అధికారికంగా బుధవారం ప్రొఫెసర్ శంకర్ శేఖర్ రాజు చేతుల మీదుగా ప్రకటించారని కళాశాల యాజమాన్యం ప్రకటించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సెమిస్టర్ను విజయవంతంగా పూర్తి చేసిన కళాశాల విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తున్నామని ఇదే కృషితో పట్టుదలతో క్రమశిక్షణతో అకాడమిక్ ప్రయాణం మరింత విజయవంతంగా కొనసాగిం చాలని కోరుతున్నట్లు ఆయన కళాశాల యాజమాన్యానికి సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వి.బీ.ఆర్. శర్మ, చైర్మన్ బీ.వి.కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ వెన్నెపూస రవీంద్ర రెడ్డి మేనేజింగ్ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా.టి. విష్ణు వర్ధన్, పరీక్షల విభాగాధిపతి జి.శ్రావణి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఫణి రాజా రావు,హెచ్ అండ్ ఎస్ విభాగాధిపతి డా. ఏ. చంద్రబాబు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# ధర్మవరం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు ఇన్వెర్టర్ అందజేత

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో కంప్యూటర్ విభాగం కోసం ఇన్వెర్టర్ ను పట్టు చేనేత రంగానికి చెందిన చేనేత ప్రముఖులు కోటం పార్థసారధి కళాశాల ప్రిన్సిపాల్ వనిత వాణి కి విరాళంగా అందజేశారు. ప్రిన్సిపల్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రూ.25వేలు విలువ గల ఈ ఇన్వెర్టర్ వలన కళాశాల కంప్యూటర్ విభాగానికి ఎంతో ప్రయోజనం అన్నారు. దాత కోటం పార్థసారధి కి కళాశాల తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలేజీ అభివృద్ధి కమిటీ చైర్మన్ బండి వేణుగోపాల్, మహిళా లెక్చరర్లు, శాంతి, వనిత, చంద్రకళ అరుణ, మునుస్వామి నాయుడు, రామాంజన రెడ్డి, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.



# అసంపూర్తిగా మరుగుదొడ్ల నిర్మాణం

**-అవస్థలు పడుతున్న కార్యాలయ సిబ్బంది , ప్రజలు**



రాప్తాడు మేజర్ న్యూస్ :మండల పరిధిలోని మరూరు గ్రామంలో రైతు సేవా కేంద్రం, సహకార సంఘ , పంచాయతీ కార్యాలయాల్లో పనిచేసే సిబ్బందికి మౌలిక వసతులు మరుగుదొడ్లు నీటి సౌకర్యం లేక అవస్థలు పడుతున్నారు. కార్యాలయ పరిధిలో గత వైకాపా ప్రభుత్వంలో మరుగుదొడ్ల నిర్మాణం అసంపూర్తిగా జరిగిందని అధికారులు పాలకులు చొరవ తీసుకొని మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని కార్యాలయ సిబ్బంది గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు. నిత్యం ఈ మూడు కార్యాలయాలకు ఎంతో మంది రైతులు ప్రజలు వస్తూ ఉంటారని ముఖ్యంగా మహిళలు మరుగుదొడ్లు లేకపోవడంతో తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నట్లు స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు సమస్యలు పరిష్కరించాలని తెలుపుతున్నారు

# భక్తి శ్రద్ధలతో షబ్బే బరాత్

రొద్దం, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని జామియా మసీదులో ముస్లిం సోదరులు మంగళవారం రాత్రి భక్తి శ్రద్ధలతో షబ్బే భారత్ నమాజ్ చదివారు. మౌలానా మమ్మద్ ఖాసీం నమాజ్ యొక్క గొప్పతనం, ఖురాన్ యొక్క ప్రాముఖ్యతను ముస్లిం సోదరులకు వివరించారు. మసీదులో ఖురాన్ పఠనం పూర్తి చేసిన విద్యార్థిని, విద్యార్థులు ఖురాన్ లోని పలు అంశాలను చదివి వినిపించారు. అనంతరం బహుమతులు అందజేశారు. జామియా మసీద్ ముత్తు వల్లి జమాల్ బాషా, సానిముతువల్లి సమీవుల్లా, సెక్రెటరీ మహబూబ్ బాషా, రైల్వే బాబు, మౌలానాలకు శాలువాలతో సన్మానించారు.



# పోగొట్టుకుపోయిన ఫోన్ రికవరీ

**రొద్దం, మేజర్ న్యూస్ :** ప్రముఖ కవి సత్యసాయి జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు జాబిలి చాంద్ బాషా బుధవారం మధ్యాహ్నం తన పొలం దగ్గరకు రొద్దం రోడ్డు మార్గం గుండా వెళుతూ ఉండగా యల్ జి బి నగర్ ప్రాంతంలో తన బ్యాగ్ నుంచి ఫోన్ జారి పోయింది. ఇది గమనించలేక వెళ్ళి పోవడంతో దారిలో వెళ్ళే వారు 5జీ ఫోన్ ను తీసుకొని వెళ్ళి పోయారు. తన ఫోన్ ఎక్కడో పడిపోయిందని జాబిలి చాంద్ బాషా ఎంత వెదికినా దొరక్కపోవడంతో రొద్దం పోలీస్ స్టేషన్ నందు యస్ఐ వీరాంజనేయలకు ఫిర్యాదు చేయడంతో వెంటనే ఫోన్ ను ట్రేస్ చేసి కానిస్టేబుల్ పోతన్నను పంపించగా ఫోన్ ట్రాకింగ్ సహాయంతో గోనిమేకల పల్లి గంగమ్మ గుడి, దొడగట్ట, ఆర్డిటి ఆఫీస్ తదితర ప్రాంతంలో ఫోన్ ఉందని తేలడంతో అక్కడికి వెళ్ళి ఫోన్ రికవరీ చేసి చాంద్ బాషాకు ఒక గంట వ్యవధిలో అందజేశారు. ఈ సంఘటనతో ప్రజలు పోలీసుల పనితీరునూ ప్రశంసించారు. పెనుకొండ సిఐ రాఘవన్ రొద్దం పోలీస్ బృందాన్ని అభినందించారు.

# నసనకోట ముత్యాలమ్మ హుండీ ఆదాయం రూ. 3.28 లక్షలు

**దేవాదాయశాఖ అధికారి వెంకటేశ్వర్లు**

**రామగిరి మేజర్ న్యూస్:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ నసనకోట ముత్యాలమ్మ దేవత దేవస్థానంలో బుధవారం హుండీ లెక్కింపు కార్యక్రమం అత్యంత పారదర్శకంగా జరిగింది. గత 43 రోజులకు గాను భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా ఆలయానికి రూ. 3,28,510/- (మూడు లక్షల ఇరవై ఎనిమిది వేల ఐదు వందల పది రూపాయలు) ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి బి.ఆర్. వెంకటేశులు తెలిపారు.



లెక్కింపులో పాల్గొన్న అధికారులు:దేవాదాయ శాఖ జిల్లా అధికారి బి. నరసింహ రాజు పర్యవేక్షణలో ఈ లెక్కింపు ప్రక్రియ కొనసాగింది. ఈ కార్యక్రమంలో:రామగిరి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు మేనేజర్ మరియు వారి సిబ్బంది.ముత్యాలమ్మ పల్లి, నసనకోట గ్రామస్తులు.ఆలయ సిబ్బంది మరియు భక్తులు పాల్గొన్నారు.వచ్చిన ఆదాయాన్ని లెక్కించిన అనంతరం అధికారులు బ్యాంకులో జమ చేశారు. అమ్మవారి పట్ల భక్తులు చూపిస్తున్న భక్తిప్రపత్తులకు ఈ హుండీ ఆదాయమే నిదర్శనమని గ్రామస్తులు పేర్కొన్నారు.

# నీరు అందించే పంపు మోటర్లు భద్రతపై దృష్టి సారించండి

**- మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణానికి నీరు అందించే పంపు మోటార్ల భద్రతపై ఎప్పటికప్పుడు దృష్టి సారించాలని మునిసిపల్ కమిషనర్ వెంకటరమణయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు పార్నపల్లిలో గల పంప్ హౌస్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ ఉన్నటువంటి మోటార్లను, అక్కడి పరిస్థితులను, అక్కడ పనిచేస్తున్న సిబ్బందిని గల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మోటార్ల పంపు విషయంలో ఒక మోటార్ పంపు ను వెంటనే మరమ్మత్తు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను వారు ఆదేశించారు. రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు నీటి కొరత లేకుండా ఇప్పుడే తగిన జాగ్రత్తలు పాటించాలని వారు అధికారులకు, సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ శాఖ ఈఈ సాయి కృష్ణ, డిఈఈ వీరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్మంపల్లి లో ప్రారంభమైన శివస్వాముల పాదయాత్ర

**శెట్టూరు మేజర్ న్యూస్ :-** లక్ష్మంపల్లి భక్తి భావం వెల్లివిరిసింది.. శివ నామ స్మరణతో ముచ్చటగా మూడవసారి శివ పాదయాత్రగా కదిలిన శివ స్వాములు నామస్మరణతో శివనామ స్మరణతో గ్రామం మారుమోగింది. లక్ష్మంపల్లి గ్రామ శివాలయం సాక్షిగా శివస్వాములు తమ మహా పాదయాత్రను అత్యంత వైభవంగా ప్రారంభించారు. కఠినమైన దీక్షను పూర్తి చేసుకున్న స్వాములు, ముక్కంటి దర్శనం కోసం కాలి నడకన శ్రీశైల క్షేత్రానికి బయలుదేరారు.



## రూ. 3.34 లక్షలకు వేలం పాట దక్కించుకున్న కార్తీక్

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** బుధవారం వీరనారాయణస్వామి ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో వీరనారాయణ స్వామి జాతరలో టెంకాయల విక్రయానికి నిర్వహించిన వేలంలో గాండ్లవారిపల్లి చెందిన కార్తీక్ రూ.3.34 లక్షలకు వేలం దక్కించుకున్నారు. మండల పరిధిలోని సంకేపల్లి సమీపాన ప్రతి ఏటా శివరాత్రి పర్వదినాల లో అత్యంత వైభవంగా నిర్వహించే జాతరకు చుట్టుపక్కల ప్రాంతాల నుండి దూర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి సోమవారం దర్శించుకుని మొక్కులు తీర్చుకోవడం ఆనవాయితీ. ఈ సందర్భంగా స్వామివారికి సమర్పించే టెంకాయల విక్రయాలకు అనుమతి నిమిత్తం బుధవారం నిర్వహించిన వేలంలో కార్తీక్ అనే వ్యక్తి 3.34 లక్షల రూపాయలకు అనుమతి పొందడం జరిగింది. చింతమానులకు నిర్వహించిన వేలాన్ని ఐదువేల రూపాయలకు సంకేపల్లి చెందిన పురుషోత్తం మరొక వ్యక్తి పొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆదినారాయణ యాదవ్, తెలుగుదేశం పార్టీ కష్ట ఇంచార్జ్ మనోహర్, సంకేపల్లి, గాండ్ల వారి పల్లి, బి. కొట్టాల తదితర గ్రామాల చెందిన గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## గ్రామాల మౌలిక వసతుల కల్పన సర్వేపై ఆరా తీసిన డిప్యూటీ ఎంపిడిఓ

**ఎన్.పి.కుంట, మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి మౌలిక వసతులు కల్పనకు నిధులు సమకూర్చుకోవాల్సిన బాధ్యత సిబ్బంది ఉందని డిప్యూటీ ఎంపీడీవో మాధవరెడ్డి పేర్కొన్నారు. బుధవారం పి. కొత్తపల్లి గ్రామంలో సచివాలయ సిబ్బంది చేపట్టిన సర్వేపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది మౌలిక వసతుల కల్పనకు ఇంటి పన్ను నీటి పన్ను వసూలు చేయాల్సిన బాధ్యత పంచాయతీ సిబ్బందే అని పేర్కొన్నారు. నిధులు సమకూర్చడం ఉంటే ప్రభుత్వం దానికి తోడుగా గ్రాండ్ విడుదల చేస్తుందని పేర్కొన్నారు. వేసవి కాలంలో నేటి సమస్యను ఎదుర్కొనటకు కొంత వరకు కలుగుతుందని సూచిం చారు. దీనితోపాటు గ్రామ పరిస్థితి కల్పనకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, అజయ్, కృష్ణ నాయక్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## మహిళ పాడి రైతుల సాధికారతే లక్షపతి దీదీ




**ఓడిచెరువు, మేజర్ న్యూస్:** మహిళ పాడి రైతుల సాధికారత కోసమే లక్ష పతి దీదీ అని బుధవారం ఏరియా మేనేజర్ సాంబశివ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని మహమ్మదాబాద్ క్రాస్ లో మహిళా పాడి రైతుల సమ్మేళనం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జైకా సంస్థ సహకారంతో శ్రీజ కంపెనీ మహిళా పాడి రైతులకు ఎంతో ఆర్థిక తోడ్పాటును అందిస్తూ మహిళా లో ఆర్థిక స్వావలం మన సాధించడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని వారు తెలిపారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పాడి రంగం తో ముడిపడి ఉన్నందున పాడి పరిశ్రమ ద్వారా కుటుంబ పోషణ సులభతరం అవుతుందని ఆర్థిక అసమానతలు తొలగిపోవడానికి పాడి పరిశ్రమ ఊతమిస్తుందని అభిప్రాయపడ్డారు. మహిళలు పాడి రంగంలో రాణిస్తూ భవిష్యత్తులో మరింత వెలుగుందేలా శ్రీజ డైరీలో పాలు పోసే ప్రతి మహిళా లక్షాధికారి కావాలన్నదే అభిమానం అని వారు తెలిపారు. అనంతరం సమ్మేళనంలో పాల్గొన్న లక్ష పత్తి ధీజీలకు ఎగ్జిక్యూటివ్ బ్యాగులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఐబి ఎగ్జిక్యూటివ్ సహదేవరెడ్డి సూపర్వైజర్ హరీష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## దట్టంగా కమ్మేసిన పొగ మంచు



**గార్లదిన్నె మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పలు గ్రామాల్లో తెల్లవారుజాము నుంచి దట్టమైన పొగ మంచు కమ్ముకుంది. చలి తీవ్రత పెరగడంతో పాటు రోడ్లపై ఎదురుగా వచ్చే దృశ్య మానత తగ్గింది. ఉదయం 10 గంటల వరకు మంచు ప్రభావం తగ్గకపోవటంతో వాహనదారులు, రైతులు, రోజువారి కూలీలు, పాఠశాల విద్యార్థులు, బాటసారు లు. తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అటు పొగమంచు ప్రభావంతో మామిడి పూత మాడిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చలి పంజా కుతోడు మంచు మేఘాలతో జనజీవనం మందగించింది. పొగమంచుకారణంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని, ఫాగ్ లైట్లు ఉపయోగించాలని అధికారులు సూచిస్తున్నారు.

# రైతాంగ సంక్షేమానికి ప్రాధాన్యత



**చిగురుపాటి కుమార స్వామి**

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** వ్యవసాయ రంగ సమగ్రాభివృద్ధి, రైతులు, వ్యవసాయ కూలీలు ఆర్థిక పురోభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమార్ స్వామి తెలిపారు. బుధవారం అనంతపురం నుంచి పుట్టపర్తి వెళుతుండగా మార్గ మధ్యలో ముదిగుబ్బను సందర్శించి స్థానిక అంబేద్కర్ సర్కిల్లోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భం గా కుమారస్వామి మాట్లాడుతూ ఆరుగాలం శ్రమించి పంటసాగు చేసి తాను నష్టపోతున్న, గిట్టుబాటు ధర అందక ఆర్థికంగా నష్టాల పాలవుతున్న సమాజానికి అన్నం పెట్టి రైతన్నల సంక్షేమానికి, వారి పురోభివృద్ధికి కూటమి ప్రభుత్వాలు పలు పథకాలు అమలు చేస్తున్నాయని, రైతాంగానికి ప్రణా ధారమైన సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందని తెలిపారు. రైతుల సమస్యలు, జాతీయ ఉపాధి హామీ పథకం లో నూతనంగా చేపట్టిన విధానాలను ప్రజలకు వివరించడానికి అవగాహన కల్పించడానికి రాష్ట్ర వ్యాప్తంగాపర్యటనలు చేపట్టడం జరిగిందని అందులో భాగంగానే పుట్టపర్తికి వెళుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టుల వివరాలు, వాటి ప్రగతి, వాటికి అవసరమైన ఓనర్లు సమకూర్చడానికి ప్రభుత్వానికి నివేదిక అందించడానికి రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టు సందర్శన చేపట్టడం జరిగిందని అందులో భాగంగా పంట కోతల అనంతరం వ్యవసాయ కూలీలకు జీవనో పాధి కల్పిస్తున్న జాతీయ ఉపాధి హామీ పథకంలో కేంద్ర ప్రభుత్వం నూతన అమలు చేస్తున్న విధానాలపై అవగాహన కల్పించడానికి వారి నుంచి సలహాలు సూచనలు పొందడానికి ఈ పర్యటన చేపట్టినట్లు ఆయన తెలిపారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో రాష్ట్ర ప్రభుత్వాలకు భాగస్వామ్యం పెంచడానికి, వ్యవసాయ కూలీలకు వంద రోజులు పనుల నుంచి 125 రోజులు పని దినాలు అందించడానికి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు సోమల ప్రకాష్ నాయుడు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు కుళ్లాయప్ప, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి శరత్ కుమార్ రెడ్డి, గంగాధర్, పసుపులేటి వెంకటేష్, జనసేన మండల కార్యదర్శి గుర్రం జయచంద్ర, పొడరాళ్ల పల్లి సర్పంచ్ నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ తొలిదశలో గుర్తిస్తే నయం చేసుకోవచ్చు..



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:-** క్యాన్సర్ ను తొలి దశలో గుర్తిస్తే పూర్తిగా నయం చేసుకోవచ్చని, ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని శ్రీ సత్య సాయి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఫైరోజా బేగం పేర్కొన్నారు. జాతీయ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో బుధవారం జిల్లా ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అసంక్రమిత వ్యాధులు, స్క్రీనింగ్ పై అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. ప్రజలలో క్యాన్సర్ తో పాటు ఇతర దీర్ఘకాలిక వ్యాధులపై అవగాహన పెంపొందించడం, ముందస్తు గుర్తింపు ప్రాముఖ్యతను తెలియజేయడం లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 3, 41,000 మందికి స్క్రీనింగ్ చేయడం జరిగిందన్నారు. ర్యాలీ సందర్భంగా రక్తపోటు, షుగర్, నోటి క్యాన్సర్, స్థన క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ లపై అవగాహన కల్పించారు. ఆరోగ్యకరమైన జీవనశైలి, పొగాకు వాడకం నివారణ, సమయానికి పరీక్షలు చేయించుకోవడం ద్వారా క్యాన్సర్ నివారణ వచ్చునన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా అందిస్తున్న ఎన్సీడీ మరియు క్యాన్సర్ స్క్రీనింగ్ సేవలను వినియోగించుకోవాలని ఆమె తెలిపారు. కార్యక్రమంలో జిల్లా టీకాలు అధికారి సురేష్, ప్రోగ్రాం మేనేజ్మెంట్ అధికారి నాగేంద్ర నాయక్, ప్రోగ్రామ్ ఆఫీసర్ సునీల్, ఏపీ డేమియాలజిస్ట్ బాలాజీ నాయక్, పుట్టపర్తి మెడికల్ ఆఫీసర్ భవ్య తదితరులు పాల్గొన్నారు.



## నేడు చింతఫల సాయం వేలం పాట

**అమరాపురం మేజర్ న్యూస్ ఫిబ్రవరి 04:** మండల మండల కేంద్రంలోని అమరాపురం మేజర్ గ్రామపంచాయతీ పరిధి నందు గల ఉన్న చింతపల సాయం బహిరంగ వేలం పాట డివిజనల్ పంచాయతీ అధికారి పెనుగొండ వారు వేలం పాట వేసుకునుటకు తగిన ఉత్తర్వులు ఇచ్చినందున గ్రామపంచాయతీ ఏరియాలోని చింతపల సాయమును వేలం పాట ద్వారా గురువారం ఉదయం 10:30 నుండి వేలంపాట నిర్వహిస్తామని ఈ ఓ ఆర్ డి ప్రసాద్ మరియు పంచాయతీ కార్యదర్శి యోగానంద్ ప్రకటించారు. అలానే వేలంపాటలో పాల్గొనే వారు రూపాయలు 10,000/- డిపాజిట్ చెల్లించి తగిన నిబంధనలో షరతుల కొరకు పంచాయతీ కార్యాలయం నందు సంప్రదించాలని ఆయన కోరారు.

### కలెక్టర్ శ్యాంప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన
## మానవ హక్కుల పరిరక్షణ సంస్థ ప్రతినిధులు



**లేపాక్షి మేజర్ న్యూస్:-** మానవ హక్కుల పరిరక్షణ సంస్థ ప్రతినిధులు బుధవారం శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనకు శాలువ,కప్పి, పుష్పగుచ్ఛం అందించారు. జిల్లా అభివృద్ధి లో , ప్రజల సమస్యల పరిష్కారం లో కలెక్టర్ పోషిస్తున్న పాత్రను కొనియాడుతూ వారు అభినందనలు తెలియజేశారు. సామాన్యుల హక్కుల కు భంగం కలగకుండా జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న చర్యలకు తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సత్య సాయి జిల్లా మానవ హక్కుల పరిరక్షణ సంస్థ గౌరవ అధ్యక్షులు పోతురాజు ప్రసాద్, సభ్యులు టి.వి. రమణ, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### జాతర సందర్భంగా శాంతి భద్రతల
# పరిరక్షణకు చర్యలు

**- సీఐ శివ రాముడు**




**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** మహాశివరాత్రి పండుగలో భాగంగా సంకేపల్లి సమీపాన నిర్వహించే వీరనారాయణ స్వామి జాతర ప్రశాంతంగా నిర్వహించడానికి, ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు పట్టణ సీఐ శివరాములు తెలి పారు. మహాశివరాత్రి సందర్భంగా 15,16 తేదీలలో నిర్వహించే వీరనారాయణ స్వామి జాతరకు హాజరయ్యే భక్తుల సౌకర్యార్థం గట్టి బందోబస్తు చెల్లెలు చేపట్టడం జరిగిందన్నారు. 16వ తేదీ జాతర నాడు వాహనాల రాకపోకల క్రమబద్ధీకరించడానికి వాహనాల రాకపోకలకు వేర్వేరుగా మార్గాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సంకేపల్లి క్రాస్ నుండి సంకేపల్లి మీదుగా వీరనారాయణ స్వామి గుడికి గల దారిలో కేవలం ద్విచక్ర వాహనాలకు, ఎద్దుల బండ్లకు మాత్రమే అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు. ఆటోలు, కార్లు ట్రాక్టర్లు, బొలె రోలు, పెద్ద వాహనాలను జీకే పల్లి క్రాస్ నుండి కమ్మవారి పల్లి మీదుగా అనుమతించడం జరుగుతుందన్నారు. సంకే పల్లి క్రాస్ నుండి గుడికి వెళ్లే ద్విచక్ర వాహనాలు ఇతర వాహనాలు బ్రిడ్జి వద్ద ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలములో ఉండాలని, జొన్నల కొత్తపల్లి క్రాస్ నుండి కమ్మవారి పల్లి మీదుగా వచ్చే వాహనాలు అదే దారిలో మట్టి రోడ్డు ప్రక్కన ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలం లో ఉండాలని సూచించారు. జాతర సంద ర్భంగా స్వామివారి గుడి చుట్టూ ప్రదక్షిణలు చేసి వాహనాల రద్దీని నియంత్రించడానికి మొదట ట్రాక్టర్లు ఇతర వాహ నాలు ఉదయం 6 నుండి 10 గంటల వరకు, 10 గంటల నుండి 2 గంటల వరకు ఎద్దుల బండ్ల కు అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు. మధ్యాహ్నం 2 గంటల తర్వాత ట్రాక్టర్లు ఇతరులు ప్రదక్షణలకు అనుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు. వాహనాలు ప్రదర్శన సందర్భంగా వాటిలో డీజే సౌండ్ సిస్టం, సినిమా పాటలు, రాజకీయ సంబంధిత పాటలు పెట్టిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వీరనారాయణ స్వామి జాతర సందర్భంగా ప్రజలు ఎటువంటి అపోహలకు, అనుమానాలకు తావు ఇవ్వక సంయమనంతో వ్యవహరించాలని ఎటువంటి పుకార్లను నమ్మి ఉద్రేకాలకు లోను కారాదని తెలిపారు. ఏ సమస్య వచ్చినా పోలీసులు దృష్టికి తీసుకుని రావాలని కోరారు. ప్రశాంతంగా జాతర నిర్వహించేలా అందరూ సహాయం అందించాలని కోరారు.

# తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

**సర్వసభ్య సమావేశంలో అధికారులకు సూచన.**



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్** మండలంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా వేసవి నీ దృష్టిలో ఉంచుకొని ప్రతి గ్రామంలో చర్యలు చేపట్టాలని సర్వసభ్య సమావేశంలో ఎంపీడీవో అధికారులకు సూచించారు. బుధవారం పుట్టపర్తి ఎంపీడీవో కార్యాలయ సమావేశ భవనంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జడ్పిటిసి లక్ష్మీనరసమ్మ , ఎంపీపీ ఏవి రమణారెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు శ్రీరామిరెడ్డి, విజయ్ కుమార్, పాల్గొని ప్రసంగించారు. జిల్లాలో పంచాయతీ గ్రామాల్లో ఎక్కడ తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తుగా చర్యలు చేపట్టాలని ఆయా సర్పంచ్ లకు కార్యదర్శులకు సూచించారు. గ్రామాల్లోని క్లాపు మిత్రాలకు ప్రతినెలా జీతాలు సక్రమంగా చెల్లించాలని వారి జీతాలకు నిధులు లోటు లేకుండా చూడాలని , అక్షర ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా 15 నుండి 65 సంవత్సరాలు చదువు రాని వారి జాబితాను గుర్తించి ఆధార్ తో పాటు రిజిస్ట్ రిజిస్ట్రేషన్ చేయాలని గ్రామాల్లో త్వరలో చేపట్టనున్న సమగ్ర సర్వే కు అందరు సహకరించాలని, దీని వలన భవిష్యత్తులో ప్రభుత్వ పథకాలు పొందే అర్హత లభిస్తుందని తెలిపారు. ఎన్ ఆర్ ఈ జీ ఎస్ పనులు మార్చి 31కి ముగుస్తాయని ఏప్రిల్ నుండి 125 రోజులు పాటు జీ, రాంజీ ఉపాధి పనులు ఉంటాయని దానిని వినియోగించుకోవాలని, రైతులకు ఖరీఫ్, రబీ, సీజన్లో ఇబ్బందులు లేకుండా ఈ పథకానికి హాలిడే ప్రకటిస్తారని. రైతులకు ఫారం ఫండ్స్, త్రవ్వుకోవడానికిఅనుమతులు ఇస్తున్నారని వాటిని వినియోగించుకోవాలని, మార్చి 30 లోపు గృహ నిర్మాణ లబ్ధిదారులు వాటిని పూర్తి చేసుకోవాలని, పెన్షన్లు, సచివాలయ ,ఉద్యోగుల పనితీరుపై ఐ వి ఆర్ కాల్స్ వస్తున్నాయని మండలంలో అమ గొండ పాల్యం గ్రామంలో, నెట్వర్క్ రాక రేషన్ పంపిణీ విషయంలో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలియజేశారని, అదేవిధంగా పెడపల్లి సచివాలయం టూలో సచివాలయ ఉద్యోగుల పనితీరుపై అసంతృప్తిగా ఉన్నారని ఆ సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. సచివాలయంలో మూడు నుండి ఐదు గంటల వరకు ప్రజా సమస్యలను స్వీకరణ ఉంటుందని, వాట్సాప్ ఈ గవర్నెన్స్ ద్వారా సేవలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భవ్య, వైద్య, విద్య,గృహ నిర్మాణ, వ్యవసాయ, ఉపాధి హామీ, రెవెన్యూ శాఖ, ఉద్యాన,తదితర శాఖల సిబ్బంది, మండలంలోని ఎంపీటీసీలు సర్పంచులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# రాయలసీమ ద్రోహులు.. వైకాపా నాయకులు

**మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కాలవ ధ్వజం**



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాయలసీమ ప్రాజెక్టులను అత్యంత వివాదాస్పదంగా మార్చి, సీమ ప్రయోజనాలకు గండి కొట్టింది, గత ప్రభుత్వంలోని వైకాపా నాయకులేనని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆరోపించారు. రాయదుర్గం పట్టణలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ చేర్మెన్ చాంబర్ లో బుధవారం ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమకు మిగులు జలాల ప్రాజెక్టుల రూపకల్పన చేసిన మహానాయకుడు స్వర్గీయ ఎన్టీ రామారావే అన్నారు. వరద జలాల ఆధారిత ప్రాజెక్టు ద్వారా రాయలసీమ కరువును శాశ్వతంగా రూపమాపవచ్చని తొలిసారిగా ఆలోచన చేసిన మహనీయుడు అన్నారు. ఫలితంగా హంద్రీనీవా, గాలేరు, నగరి తదితర ప్రాజెక్టులు రూపుదిద్దుకున్నాయన్నారు. అలాగే చెన్నై కు తెలుగుగంగ పథకం కూడా ఎన్టీఆర్ చలవేనన్నారు. ఈ ప్రాజెక్టులు చేపట్టక పోయివుంటే రాయలసీమ పరిస్థితి ఆగమ్యగోచరంగా ఉండేదన్నారు. అలా ఎన్టీఆర్ ఆలోచనలను ఆచరణలో పెట్టిన నాయకుడు చంద్రబాబు నాయుడు అన్నారు. రాయల సీమ కరువు వెనుకబాటు తనాన్ని రాజకీయ లబ్దికి ఉపయోగించుకున్న పార్టీలు నాడు కాంగ్రెస్ పార్టీ అయితే, నేడు వైఎస్సార్సీపీ అని ఆయన విమర్శించారు. ఈ రెండు పార్టీల నాయకులు రాయలసీమ ద్రోహులని ధ్వజమెత్తారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పేరుతో జగన్ మోహన్ రెడ్డి వందల కోట్లు స్వాహా చేశారని చెప్పడానికి సందర్శన పెడతారా? అంటూ నిలదీశారు. రాయలసీమకు చుక్కనీరు ఇవ్వలేని వైకాపా నాయకులు రాయలసీమ గురించి మాట్లాడడం.. దెయ్యాలు వేదాలు వల్లించిన చందంగా ఉందని దెప్పి పొడిచారు. వైసీపీ నాయకులు ప్రాంతాలు, కులాల మధ్య చిచ్చు పెట్టి, రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని, ఇలాంటి నీచ, దౌర్భాగ్య రాజకీయ నేతల పట్ల రాయలసీమ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చేర్మెన్ ఉండాల హనుమంతరెడ్డి, పట్టణ టీడీపీ అధ్యక్షులు బండి కృష్ణమూర్తి, జిల్లా అధికార ప్రతినిధి పసుపులేటి రాజు, మాజీ కౌన్సిలర్లు టంకశాల హనుమంతు, గాజుల వెంకటేశులు పాల్గొన్నారు.

## రూ.31లక్షల11వేలకు తల నీలాల సీల్డ్ టెండర్ ఖరారు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పెన్నహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో తలనీలాల పోగు చేసుకునే హక్కును షీల్డ్ టెండర్ దారుడు జగన్నాథం జేఎన్ఆర్ ట్రేడర్స్ దక్కించుకున్నట్లు జిల్లా దేవాదాయ శాఖ అధికారి మల్లికార్జున ప్రసాద్, ఈవో తిరుమలరెడ్డి తెలిపారు. బుధవారం జిల్లా దేవాదాయ శాఖ అధికారి మల్లికార్జున ప్రసాద్ పర్యవేక్షణలో తలనీలాల సేకరణ, పాత్ర సామాన్లు బాడుగకు ఇచ్చుకునే హక్కుకు వేలం నిర్వహించారు. వేలాల వివరాలను దేవాదాయశాఖ అధికారులు వెల్లడించారు. తొలత తలనీలాల సేకరణకు తొమ్మిదిమంది ధరావత్ చెల్లించి వేలంపాడగా రూ.23లక్షల20వేల దగ్గర పాట ఆగినట్లు తెలిపారు. షీల్డ్ టెండర్ తెరిచి చూడగా టెండర్ ఎవరు వేయలేదని, తదుపరి ఈ టెండర్ టెక్నికల్ బిడ్ తెరిచి చూడగా జగన్నాథం జేఎన్ఆర్ ట్రేడర్స్ వారు ఒక్కరే రూ.31,11,111లకు టెండర్ వేసినట్లు వెల్లడించారు. ఈ టెండర్ లో ఎక్కువ మొత్తం కోడ్ చేసినందున వేలాన్ని జగన్నాథం జేఎన్ఆర్ ట్రేడర్స్ దక్కించుకున్నట్లు తెలిపారు. పాత్ర సామాన్లు బాడుకకు ఇచ్చుకునే హక్కుకు ఐదు మంది ధరావత్ చెల్లించి వేలంలో పాల్గొనగా ఆర్ పెన్నప్ప రూ.2లక్షల40వేలకు వేలాన్ని సొంతం చేసుకున్నట్లు చెప్పారు. 2025 ఆగస్టు 13వ తేదీ నుంచి 2026 ఫిబ్రవరి 4వ తేదీ వరకు పోగుచేసిన తలనీలాల హక్కుకు వేలం నిర్వహించలేదని తెలిపారు. మధ్యాహ్నం దేవాలయ భూములకు వేలం నిర్వహించగా ఎవరు హాజరు కాకపోవడంతో వేలాన్ని వాయిదా వేసినట్లు ఈవో తిరుమలరెడ్డి తెలిపారు.

ఈ కార్యక్రమంలో విజయ భాస్కర్, రేగాటి నాగరాజు, మోపిడి గోవిందు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కళతప్పిన అమరాపురం తహశీల్దార్ కార్యాలయం



**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయం వెలవెలబోయింది. తాసిల్దార్ కార్యాలయానికి భూ సమస్యలపై కానీ, మొన్నటికి మొన్న ఇంటి పట్టా పంపిణీ లబ్ధిదారులు పట్టా కోసం కార్యాలయం కు రావడం, అలానే ఎంతోమంది కుల ఆదాయ ధ్రువీకరణాల పత్రాల కోసం పనుల కోసం నిరంతరం రెవిన్యూ కార్యాలయంలో ఏదో ఒక పని కోసం ప్రజలు రావడం ఆఫీసులో ఉన్న ఒకరిద్దరూ సిబ్బంది సార్ రాలేదు ఎక్కడికి పోయారో ఫోన్ చేసి తెలుసుకోండి మాకు తెలియదని చెప్పడం అది చూసి సమస్యలపై వచ్చిన ప్రజలు వెనుతిరిగి వెళ్లడం దినచరిగా మారింది. స్థానికంగా ప్రజల మన్ననలు పొందిన తాసిల్దార్ లక్ష్మీనరసింహం వచ్చినప్పుడు ఆఫీసు కళ ఓరకంగా మారిపోతుంది. అంతే వాన వచ్చింది నిలిచిపోయినట్లుగా తాసిల్దార్ రాకపోతే ఆఫీస్ మొత్తం ఇంక ఇష్టారాజ్యంగా సిబ్బంది సార్ రాలేదు అనడం వాళ్లు హాజరు పట్టికలో హాజరు వేసుకోవడం ఎవరైనా అడిగితే ఫీల్డ్ కు వెళ్లామని సంజయ్ చెప్పడం ఓ నిరంతర ప్రక్రియ గా మారింది. ఏది ఏమైనప్పటికీ ప్రజల సమస్యల పరి ష్కారానికి రెవిన్యూ అధికారులు అందుబాటులో ఉండి అమరాపురం తాసిల్దార్ కార్యాలయం కు కళ తీసుకురావాలని ప్రజలు సోషల్ మీడియా వేదికగా వేడుకొన్న క్లిప్పింగ్స్ వైరల్ కావడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఎన్నితాధికారులు స్పందించి రెగ్యులర్గా అధికారులు తాసిల్దార్ కార్యాలయంలో అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై సమీక్ష సమావేశం




**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పై జిల్లా స్థాయి, డివిజన్ స్థాయి మరియు మండల స్థాయి ఉపాధి హామీ సిబ్బంది, సంచాయితీ రాజ్, ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులతో వై.వి. కె. షణ్ముఖ కుమార్, డైరెక్టర్, యం.జి.యన్.ఆర్.ఇ.జి.యస్ మరియు వాటర్ షెడ్స్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశములో పనుల ముగింపు, ఆన్ గోయింగ్ లో ఉన్న పనులు, 30 శాతం పూర్తి అయిన పనులు మరియు వేతనములు పెండింగ్ లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి పనులను క్లోస్ చేయవలసినదిగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. 2025 - 26 ఆర్థిక సంవత్సరములో మంజూరు అయిన హార్టీకల్చర్, గోకులం షెడ్లు, సి.సి.డ్రైన్లు మరియు సి.సి.రోడ్డు పనులు, బి.టి.రోడ్లు తదితర కన్వర్ జెన్స్ పనులను పూర్తిచేసి సంబందిత లబ్ధిదారులకు అందవలసిన బిల్లులను సకాలములో ఆన్ లైన్ లో అప్లోడు చేయాలని ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీలో కూడా 20లోపు పనులు ఆన్ గోయింగ్ లో ఉండేవిధంగా సత్వరమే చర్యలు తీసుకొని పనులను పూర్తిచేయాలని ఆదేశించారు. సమావేశంలో యన్. సలీం బాషా, పథక సంచాలకులు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, అనంతపురము, జి.ప్రభాకర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పంచాయత్ రాజ్, పంచాయత్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీరులు, సురేష్, ఎస్ ఈ ఆర్డబ్ల్యూఎస్, ఆర్డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరులు, ఎంపీడీవోలు ఏపీవోలు ఈసీలు హాజరయ్యారు.

## తనకల్లు తహశీల్దార్‌గా
# క్రాంతి కుమార్ బాధ్యతల స్వీకారం



**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో నూతన తహశీల్దార్‌గా క్రాంతి కుమార్ బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కు రెవెన్యూ సిబ్బంది స్వాగతం పలికారు. క్రాంతి కుమార్ కలెక్టరేట్ నందు సీసీగా విధులు నిర్వహిస్తూ బదిలీపై తనకల్లు తహశీల్దార్ గా రావడం జరిగింది. బాధ్యతలు చేపట్టిన అనంతరం తాసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలను సమర్థంగా అమలు చేయడంతో పాటు రెవెన్యూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఇబ్బందులు లేకుండా సేవలు అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ మల్లికార్జున రావు, సీనియర్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, ఆర్ఐ అశోక్, వీఆర్వోలు రఘునాథరావు, మనోహర్, హబీబ్, నర్సింహులు, గంగాధర్, సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ నివారణ కోసం రాడ్స్ కృషి
### – బండ్లపల్లి మదన్మోహన్ రెడ్డి




**తలుపుల , మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయిజిల్లా వ్యాప్తంగా క్యాన్సర్ వ్యాధి నివారణకు రూరల్ అగ్రికల్చర్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో కృషి చేయడం జరుగుతుందని సంస్థ అధ్యక్షులు బండ్లపల్లి మదన్మోహన్ రెడ్డి తెలిపారు. బుధవారం పుట్టపర్తి పరిసర ప్రాంతాలలో క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రపంచ క్యాన్సర్ డే సందర్భంగా సమావేశాన్నినిర్వహించినట్లు పేర్కొన్నారు. గ్రామీణ మహిళలకు సర్వ్యాకల్ క్యాన్సర్ మీద అవగాహన కల్పించాల్సిన బాధ్యత రూరల్ అగ్రికల్చరల్ డెవలప్మెంట్ సొసైటీ తీసుకున్నట్లు తెలిపారు. డాక్టర్ సుప్రజ చౌదరి సపోర్ట్ ఫౌండర్ ఆఫ్ ప్రకృతి గ్లోబల్ ఫౌండేషన్ వారి సపోర్ట్ తో ఈ క్యాంప్స్ చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలోప్రదేష్ శర్మ, ఆర్మీ ఆఫీసర్ సిస్టర్ శిరీష, శివ జ్యోతి, ఇంచార్జ్ హెచ్ఎం పాల్గొనడం జరిగింది.

## ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గాజేఖాన్ పల్లి వ్యవసాయ కార్మిక కూలీలతో కలిసి సిపిఎం పార్టీ మండల కన్వీనర్ రామకృష్ణ మాట్లాడుతూ కేంద్రంలోని మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని పేరు మార్పును పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, ఈ సందర్భంగా కూలీలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తమకు అనుకూలంగా పేద ప్రజలకు అందాల్సిన పథకాన్ని నిర్వీర్యం చేయడం తగదన్నారు. గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని నీరుగారిచే ఉద్దేశంతో పేరు మార్పుతో తప్పుదోవ పట్టిస్తుందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిజాయితీగా వ్యవహరించేటట్లయితే గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధులు కొరత లేకుండా తగినంత నిధులు విడుదల చేయాలని, అలా కాకుండా తమకు అనుకూలంగా పేర్లు మార్చుకుంటూ నిధులు కోత విధిస్తూ నిరుపేదలైనటువంటి వ్యవసాయ కూలీల ను పొట్ట కొట్టే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని దీనికి పూర్తిగా సిపిఎం పార్టీ తరఫున వ్యతిరేకిస్తున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇకనైనా పేరు మార్పులు చేయడం మాని ఉన్న పథకాలకు సక్రమమైన రీతిలో నిధులు విడుదల చేయాలని లేని పక్షంలో కూలీలతో అనేక రకమైనటువంటి పోరాటాలకు సిద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శ్రీరాములు, కూలీలు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## వైసీపీ నాయకుల
# డ్రామాలు

### జగన్మోహన్ రెడ్డి జోగి, అంబటిలను పరామర్శించడం సిగ్గుచేటు
### – తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వల్లెపు సోమశేఖర్



**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** వైసీపీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఓ ప్లాన్ ప్రకారమే అల్లర్లు, అలజడి సృష్టించేందుకు ఆ పార్టీ నాయకులను, కార్యకర్తలను ఉసిగొలుపుతున్నారని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి వల్లెపు సోమశేఖర్ విమర్శించారు. బుధవారం వల్లెపు సోమశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలోకూటమి ప్రభుత్వం అభివృద్ధిలో దూసుకుపోతుంటే తన పార్టీ కష్టమేనని వైసీపీ అధ్యక్షుడు, వైసీపీ నాయకులు ఢీలాపడ్డారన్నారు. దీంతో దిక్కు తోచక ఒక ప్రణాళిక ప్రకారం అల్లర్లు మత ఘర్షణ లు, కుల రాజకీయాలు చేయడానికి వైసీపీ నాయకులు పూనుకున్నారు. ముఖ్యంగా ప్రపంచవ్యాప్తంగా ఎంతో గుర్తింపు పొందిన హిందువులు పవిత్రంగా పూజించే కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి వారి లడ్డులో గత వైసిపి ప్రభుత్వంలో కల్తీ నెయ్యితో లడ్డూలు తయారు చేయించి అపవిత్రం చేసి కోట్ల రూపాయలు దోచుకున్నారని ఆరోపించారు. కల్తీ లడ్డు గురించి కూటమి ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసింది. ఈ సీట్ విచారణలో శ్రీవారి ప్రసాదంలో కల్తీ నెయ్యి జరిగిందని వెల్లడైంది. దీనికి కారుకులైనటువంటి వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కల్తీ లడ్డు వ్యవహారాన్ని ప్రక్కదో పట్టించడానికి జగన్మో హన్ రెడ్డి అంబటి రాంబాబు, జోగి రమేష్ లతో డ్రామాలాడిస్తున్నాడు. సీఎం చంద్రబాబు గురించి ఇష్టానుసారం మాట్లాడడంతో వారికి గుణపాఠం చెప్పడం జరిగింది. సిగ్గు లేకుండా వాళ్లను పరామర్శించడానికి వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి వెళ్లడం చాలా హాస్యాస్పదం గా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును, నారా లోకేష్ ను, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ,మంత్రులను తిట్టించడం జగన్మోహన్ రెడ్డి ఆయన టీం ప్రణాళిక అన్నారు. కాపు లపై దాడులు, బీసీ నాయకులపై దాడులు అనే ఈ జగన్ నాటకాలు,వైసీపీ డ్రామాలు ఆంధ్రప్రదేశ్ ప్రజలు అన్ని గమనిస్తున్నారని అన్నారు.

## కుష్టి వ్యాధి నివారణపై అవగాహన



**ఎన్ .పి కుంట, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పి. కొత్తపల్లి గ్రామ ఆరోగ్య ఉపకేంద్రాన్ని సిహెచ్ఓ నాగలక్ష్మి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య ఉప కేంద్రానికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అదే విధంగా యూఐపీ సెషన్‌ను నిర్వహిం చారు. అనంతరం పి. కొత్తపల్లి లోని ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు కుష్టి వ్యాధి నివారణతో పాటు నులిపురుగుల వల్ల పిల్లలకు కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించారు. అలాగే వ్యక్తి గత పరిశుభ్రత పాటించాల్సిన అవసరాన్ని పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ విజయ్ కుమార్, ఎంఎల్‌హెచ్‌పి నీలిమోలు, ఏఎన్ఎం రమాదేవి, ఆశా కార్యకర్తలు శశికళ, నీలమ్మ తో పాటు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## రొళ్ల ఎంపీపీగా హులికుంట
# సుమ ఏకగ్రీవ ఎన్నిక..



**మడకశిర రూరల్ న్యూస్:** సత్య సాయి జిల్లా మడకశిర నియోజకవర్గం రొళ్ల మండలంలో బుధవారం రోజు నిర్వహించిన ఎంపీపీ ఎన్నికలలో హులికుంట సుమను పదకొండు మంది సభ్యుల అంగీకార మద్దత్తుతో ఎన్నకల అధికారి రామకృష్ణ ప్రకటించడం జరిగినది ఈ సందర్భంగా వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు ప్రజలు ర్యాలీగా వెళ్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దివంగత ముఖ్య మంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూల మాలలు వేసి సంతోషంతో సంబరాలు జరుపుకున్నారు.

## ఛత్రం, మరువపల్లి గ్రామాల్లో మొక్కజొన్న
# పంటలపై శాస్త్రవేత్తల క్షేత్ర పరిశీలన..
### – రైతులకు అవగాహన కలిగిస్తున్న శాస్త్రవేత్తల బృందం.

**మడకశిర రూరల్ న్యూస్:** సత్యసాయి జిల్లా మడకశిర మండలంలోని మరువపల్లి మరియు ఛత్రం గ్రామాలలో బుధవారం మొక్కజొన్న పంటలపై ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త రామసుబ్బయ్య క్షేత్రస్థాయిలో సందర్శన నిర్వహించి రైతులకు అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వ్యవసాయంలో జీవ ఎరువుల బయో ఫర్టిలైజర్ ప్రాధాన్యతతో పాటు సమతుల్య ఎరువుల వినియోగం బాలన్స్ యూస్ ఆఫ్ ఫర్టిలైజర్ అవసరంపై రైతులకు శాస్త్రీయ అవగాహన కల్పించారు. తదుపరి మొక్కజొన్న పొలాలను పరిశీలించిన శాస్త్రవేత్తలు పంటలో లేట్ విల్ట్ చార్కోల్ రాట్ టర్సికమ్ బ్లైట్ మరియు కాండపు పురుగు లక్షణాలను గుర్తించారు. ముఖ్యంగా నిరంతరంగా పత్తి పంటను సాగు చేసి దాని తరువాత మొక్కజొన్న పంటను సాగు చేయడం వల్ల లేట్ విల్ట్ వ్యాధి తీవ్రత పెరుగుతున్నదని తెలిపారు. టర్సికమ్ బ్లైట్ నియంత్రణకు సాఫ్ మందును లీటరు నీటికి ఒక గ్రాము మోతాదులో పిచికారీ చేయాలని సూచించారు అలాగే పంట ఆరోగ్యం నేల సారాన్ని కాపాడేందుకు నూనె గింజలు మరియు పప్పుధాన్యాలతో పంటల మార్పిడి పాటించాలని సూచించారు.





అదేవిధంగా రైతులు నైట్రోజన్ ఫాస్ఫరస్ పొటాష్ ఎరువులను సమతుల్యంగా వినియోగించడంతో పాటు సూక్ష్మ పోషక లోపాలు నివారించేందుకు జింక్ సల్ఫేట్ ను జడ్ యన్ ఎస్ వొ ఫోర్. ఎకరాకు పదికిలోల మోతాదులో మూడు సంవత్సరాలకు ఒకసారి నేలలో వేయాలని శాస్త్రవేత్తలు సూచించారు. డ్రిప్ విధానంలో సాగు చేస్తున్న రైతులు లిక్విడ్ ట్రైకోడెర్మా విరిడేను నీటిలో కలిపి వినియోగించుకోవాలని తెలిపారు వేసవి కాలంలో నేల శుద్ధి కోసం ట్రైకోడెర్మా విరిడే మరియు పశువుల ఎరువు ఎఫ్ వై ఎమ్ మరియు వేపపిండి కలిపి పొలంలో వేయడం ద్వారా నేలలోని శిలీంధ్ర వ్యాధులు తగ్గి, పంట దిగుబడులు మెరుగుపడతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి తిమ్మప్ప రైతు సేవా కేంద్రం సిబ్బంది, ప్రకృతి సేద్య విభాగ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం



**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** మండలంలోని జీనులకుంట, సామచేనుబైలు గ్రామం నందు బుధవారం తహశీల్దార్ బాబు రావు ఆధ్వర్యంలో భూమి పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని కదిరి ఆర్డిఓ వివిఎస్ శర్మ పరిశీలించారు. పాసుపుస్తకాల పంపిణీలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా రైతులకు పాసు పుస్తకాలు పంపిణీని వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సహాయకులు జాఫర్ వలి, వీఆర్ఓ లు చంద్రశేఖర్, రామ్మోహన్, కంప్యూటర్ ఆపరేటర్ రాజేంద్ర బాబు, రెవెన్యూ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## కోడిపల్లి లో వీర జవాన్‌కు ఘన నివాళులు....




**లేపాక్షి మేజర్ న్యూస్ :-** మండల పరిధిలోని కోడిపల్లిలో వీర జవాన్ చంద్రశేఖర్ రెడ్డి 16 వ వర్ధంతి బుధవారం ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ సిఆర్పిఎఫ్ క్యాంప్ ఎస్ ఐ నాగమణి కోడి పల్లి గ్రామం చేరుకొని వీర జవాన్ చంద్రశేఖర్ రెడ్డి చిత్రపటానికి వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నక్సలైట్లు పేల్చిన బాంబుల దాడిలో చంద్రశేఖర్ రెడ్డి వీరమరణం పేర్కొన్నారు. వీర జవాన్ చంద్రశేఖర్ రెడ్డి దేశానికి చేసిన సేవలు మరువలేని వన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గంగాధర్, గ్రామస్తులు నాగరాజు, జయ కృష్ణారెడ్డి, ఎంఈఓ నాగరాజు, వీర జవాన్ మిత్రమండలి సభ్యులు, పోలీస్ అధికారులు, సచివాలయ సిబ్బంది, వీర జవాన్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అమరావతికి తరలిన సాగునీటి సంఘం అధ్యక్షులు



పుట్టపర్తి. మేజర్ న్యూస్: - అమరావతిలో రాష్ట్రస్థాయి సాగునీటి సంఘం అధ్యక్షుల సమావేశానికి పుట్టపర్తి నియోజకవర్గం నుండి వెళుతున్న సాగునీటి సంఘం అధ్యక్షుల బస్సుకు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, ఆర్డీఓ సువర్ణ జెండా ఊపి ప్రారంభించారు. అమరావతిలోని హైకోర్టు దగ్గర రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో "రాష్ట్రస్థాయి నీటి సంరక్షణ – భద్రత – భవిష్యత్తు" సమావేశం ఫిబ్రవరి 5 న జరగనుంది. ఈ సమావేశానికి పుట్టపర్తి నియోజకవర్గం సాగునీటి సంఘాల అధ్యక్షులు డైరెక్టర్లు బయలుదేరి వెళ్ళారు. నీటి యాజమాన్య నిర్వహణ, ప్రాజెక్టులలోని నీటిని చెరువుల్లో నింపడం, ఎత్తిపోతల పథకాల్లోకి తరలించడం వంటి కార్యక్రమాలపై సంఘాల సభ్యులకు సీఎం దిశానిర్దేశం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాగునీరు బోరును ప్రారంభించిన తెదేపా శ్రేణులు



అమరాపురం మేజర్ న్యూస్ ఫిబ్రవరి 04: మండల పరిధిలోని శివరం పంచాయతీ సున్నకల్లహట్టి గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కృష్ణమూర్తి మరియు తోటి తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి త్రాగునీరు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ తాగునీటి కొరత ఉందని తెలుసుకొని తక్షణమే స్పందించి బోర్ వెట్టించినా సత్యసాయి జిల్లా అధ్యక్షులు, టిటిడి బోర్డు సభ్యులు, శాసనసభ్యులు ఎంఎస్ రాజు మరియు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లకు గ్రామ ప్రజల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. గ్రామ ప్రజలు బుధవారం సున్నకల్లహట్టి గ్రామంలో పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్పిటిసి స్వారక్క నరసింహామూర్తి, సింగల్ విండో ప్రెసిడెంట్ ఎన్ గణేష్, జిల్లా ఉపాధ్యక్షులు రత్నమ్మ నరసింహామూర్తి, ప్రధాన కార్యదర్శి నాగరాజు, క్లస్టర్ కో కన్వీనర్ లు మంజు తారక్, చెన్నప్ప, జయకుమార్, డీలర్ సంఘం అధ్యక్షులు తిప్పేస్వామి, రఘు యాదవ్, గురు సిద్ధప్ప, ప్రభాకర్, శివరం జనసేన నాయకులు శివకుమార్ యాదవ్, పంచాయతీ కూటమి కుటుంబ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టి తవ్వకాలు
## 5 ట్రాక్టర్లు 2 జెసిబిలు స్టేషన్కు తరలింపు



పరిగి మేజర్ న్యూస్: పరిగి మండలం శ్రీరంగరాజుపల్లి పరిగి చెరువులో అక్రమంగా మట్టి తరలిస్తున్నరు. బుధవారం పరిగి పోలీసులకు గుట్టు చప్పుడు కాకుండా అక్రమంగా తరలిస్తున్న సమాచారం రావడంతో ఎస్సై రంగడు యాదవ్ అక్కడికి చేరుకొని రెండు జెసిబిలు ఐదు ట్రాక్టర్లు స్టేషన్కు తరలించారు.ఎటువంటి అనుమతులు లేకుండా మట్టి అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## రైతులకు యూరియా వద్దు.. ప్రకృతి వ్యవసాయం ముద్దు



గుడిబండ మేజర్ న్యూస్: గుడిబండ మండల వ్యవసాయ అధికారులు రైతు సేవ కేంద్ర సిబ్బందికి మట్టి నమూనా సేకరణ పై శిక్షణ కార్యక్రమం జమ్మలబండ పంచాయతీ బూదిపల్లి గ్రామంలో మట్టి నమూనా పరీక్షను మరియు పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు రైతులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ సంబంధించి 1 బి ,ఆధార్ , ఆధార్ కి లింక్ అయినా మొబైల్ నెంబర్ ఫార్మర్ ఐడీ కి రిజిస్ట్రేషన్ సంబంధించి రైతు సేవ అధికారులను సంప్రదించి రైతు ఫార్మర్ ఐడిని పొందండి ఫార్మర్ ఐడి నుంచి వచ్చే ఉపయోగాలు వంటివి విషయాలను రైతులకు తెలియజేశారు యూరియా వద్దు ప్రకృతి వ్యవసాయం ముద్దు ఎండ తీవ్రతకు రైతులు జాగ్రత్తలు పాటించవలసిన సలహా సూచనలను రైతులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వీరనరేష్, ఏ ఈ ఓ మంజుల, డి ఎ రమేష్ క్లస్టర్ ఇంచార్జిలు రఘు మరియు హనుమంతరాయప్ప, రైతు సేవ కేంద్రం సిబ్బంది ప్రసూన, శివ, ప్రకాశ్ మరియు నాగేష్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది గ్రామ రైతులు ప్రజలు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే నిజమైన సంపద




– క్యాన్సర్‌ను దూరంగా ఉంచుకుందాం
డాక్టర్ రాజేష్ కుమార్

కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :- బుధవారం జిల్లా కలెక్టర్ వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు ప్రోగ్రాం ఆఫీసర్ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల,జూనియర్ కళాశాలల్లో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాజేష్ కుమార్ మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి మూడు రకాలుగా వస్తుందని వచ్చిన తర్వాత నివారణ చర్యలు తీసుకునే బదులు అది రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు ముఖ్యంగా జంక్ ఫుడ్ తినకుండా ఉండడం, ప్లాస్టిక్ నివారణ, మంచి ఆహారపు అలవాట్లు కలిగి ఉండడం , ధూమపానం మద్యపానానికి దూరంగా ఉండటం వంటి లక్షణాలతో క్యాన్సర్ రాకుండా నివారించవచ్చునని తెలిపారు. ఇందిరమ్మ కాలనీ అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అమృత వర్షిని మాట్లాడుతూ బీడీ, సిగరెట్టు ఇతర పొగాకు సంబంధింత ఉత్పత్తుల యొక్క వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి వివరిస్తూ మంచి ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలని పొగాకు మరియు వాటి ఉత్పత్తులకు దూరంగా ఉంటూ క్యాన్సర్ వంటి భయానక వ్యాధులు రాకుండా నివారించుకోవాలన్నారు. పొగాకు వినియోగం వల్ల పర్యావరణ కాలుష్యం అవుతోందని మనిషి ఆయుష్షు కూడా క్షీణిస్తుంది కావున పొగాకు ఏ రూపంలో వాడినా అది మానవ జీవన ప్రమాణంపై ప్రభావం చూపిస్తుందని అన్నారు. ముఖ్యంగా నేటి యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతూ వాటిని విరివిగా వాడడం వలన అందులో ఉన్న నాలుగు వేల రకాల రసాయనాలు మనిషి యొక్క అవయవాలపై ప్రభావం చూపించి ముఖ్యంగా నోరు, గొంతు, ఊపిరితిత్తుల క్యాన్సర్ కు కారణమవుతున్నాయని తెలిపారు. అనంతరం విద్యార్థులందరికీ చేత పొగాకు వినియోగానికి, క్యాన్సర్ రాకుండా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిద్ది అర్బన్ హెల్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ కళ్యాణ్, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ తిరుపాలయ్య , హెల్త్ అసిస్టెంట్ లు జాన్సన్, గంగరాజు నారాయణ, కాలేజీ లెక్చరర్లు, ఏఎన్ఎం సుభాషిణి , ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికురాలుపై దాడికి పాల్పడ్డ వ్యక్తి పై టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు...



హిందూపురం రూరల్ మేజర్ న్యూస్: హిందూపురం రహమత్పూర్ లో పారిశుధ్య కార్మికురాలు ఆదెమ్మ పై దాడికి పాల్పడ్డ అదేప్రాంతానికి చెందిన పక్రుద్దీన్ అనే వ్యక్తి పై టు టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పారిశుధ్య కార్మికురాలు ఆదెమ్మ పై కర్రతో కడుపుపై దాడి చేయడంతో కార్మికురాలు ఎం ఈ ఎఫ్ జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్, సిఐటియు జిల్లా నాయకులు రాము ల దృష్టికి బాధితురాలు ఆదెమ్మ తీసుకుపోవడంతో యూనియన్ నాయకులు కార్మికులు స్థానిక టూటౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పరిశుద్ధ కార్మికులపై దాడి చేసిన వ్యక్తి పై కఠిన చర్యలు వెంటనే తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మున్సిపల్ యూనియన్ కార్యదర్శి మురళి అధ్యక్షులు నరసింహమూర్తి కోశాధికారి మల్లయ్య యూనియన్ నాయకులు రామ్ చంద్ర నాగేంద్ర అంజనమ్మ గంగ రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయి జిల్లా సీనియర్ కరాటే మాస్టర్ రఫీక్ అహమ్మద్ మరణానికి జిల్లా కరాటే మాస్టర్ల సానుభూతి



హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్: సత్యసాయి జిల్లా సీనియర్ కరాటే మాస్టర్ రఫీక్ అహమ్మద్ స్వర్గస్తులైనారు, వారి మరణం కరాటే రంగంలోని అందరినీ తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కరాటే మాస్టర్లు, శిక్షకులు, కుటుంబ సభ్యులు గాఢ దుఃఖంలో మునిగిపోయారు.కరాటే రంగానికి స్వర్గీయులు రఫీక్ అహ్మద్ అహమ్మద్ అందించిన విశిష్ట సేవలు, శిష్యుల పట్ల చూపిన అపార ప్రేమ, క్రమశిక్షణతో కూడిన మార్గదర్శకత్వం ఎప్పటికీ మరువలేనివని హిందూపూర్ కరాటే మాస్టర్లు తెలిపారు. ఇలాంటి మంచిమనసు కలిగిన గొప్ప గురువు లేకపోవడం కరాటే కుటుంబానికి తీరని లోటుగా మిగిలిందని వారు విచారించారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శిష్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన హిందూపూర్ కరాటే మాస్టర్లు, గురువుగారు చూపిన మార్గం, నేర్పిన విలువలు జీవితాలకు ఎల్లప్పుడూ దారిచూపుతాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా హిందూపూర్ కరాటే మాస్టర్లు లోకేష్, రియాజ్,ఖాన్ బాబా ఫక్రోద్దీన్, జనార్దన్, ప్రవీణ్ కుమార్, శివరాజు, లక్ష్మీనారాయణ, గంగాధర్, హరి, ఇలియాజ్, వినయ్ సాదిక్ ,లక్ష్మీ ప్రియా, నవీన్ సానుభూతి తెలిపారు.

## నూతన ఎంపీపీ, వైస్ ఎంపీపీలకు
# ఘన సన్మానం



– హాజరైన సమన్వయకర్త ఈరలక్కప్ప, జడ్పిటిసి అనంతరాజు, నాయకులు



మడకశిర, మేజర్ న్యూస్: స్థానిక మండల కేంద్రంలో ఉన్న మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద బుధవారం ఎంపీపీ, వైస్ ఎంపీపీల ఎన్నికలను అధికారులు ప్రశాంత వాతావరణం లో నిర్వహించారు. మండల పరిధిలోని హులి కుంట గ్రామపంచాయతీకి చెందిన వైస్సార్సీపీ ఎంపీటీసీ సభ్యులైన సుమ నాగరాజును ఎంపీపీగాను, గుడ్డి గుర్కి, రొళ్ల గ్రామ పంచాయతీలకు చెందిన వైస్సార్సీపీ ఎంపీటీసీ సభ్యులు బోయ లింగరాజు,సౌమ్య లను వైస్ ఎంపీపీ లుగా సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఎంపీపీ వైస్ ఎంపీపీ లకు వైఎస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప అదే విధంగా జడ్పిటిసి సభ్యులు అనంతరాజు, నాయకులు కలసి ఎంపీపీ సుమ నాగరాజు ను, వైస్ ఎంపిపి లు బోయ లింగరాజు, సౌమ్య లకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.అనంతరం వారికీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. తొలుతగా మండల ప్రజా పరిషత్ కార్యాలయం నుండి వైయస్సార్ సర్కిల్ వరకు వారు ర్యాలీని చేపట్టారు. అనంతరం డా. అంబేద్కర్, వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సమన్వయకర్త ఈరలక్కప్ప మాట్లాడుతూ,రాష్ట్రంలోని పలు స్థానిక సంస్థలకు జరిగిన ఉప ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి విజయం చాటిందన్నారు. నియోజకవర్గం లోని రొళ్ల ఎంపీపీ, వైస్ ఎంపీపీ ల స్థానాలను వైఎస్ఆర్సిపి కైవాసం చేసుకుందన్నారు. రొళ్ల ఎంపీపీగా ఉన్న విజయ రంగే గౌడ్ ను పదవి నుంచి తప్పించిండంతో ఎంపీపీ, వైస్ ఎంపీపీ లకు బుధవారం అధికారులు ఎన్నిక నిర్వహించారన్నారు. వైఎస్ఆర్ సీపీకి చెందిన 11 మంది ఎంపీటీసీ సభ్యులంతా ఏకాభిప్రాయంతో ఉండటంతో ఎంపీపీ, వైస్ ఎంపీపీ ల స్థానాలను వైఎస్ఆర్సిపి కైవసం చేసుకుందన్నారు.దీంతో హులికుంట గ్రామ పంచాయతీ కి చెందిన వైసీపీ ఎంపీటీసీ సభ్యురాలు సుమనాగరాజు ను ఎంపీపీ గాను, వైస్ ఎంపీపీ లుగా లింగరాజు, సౌమ్యను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మడకశిర నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలకప్ప, స్థానిక జెడ్పిటిసి సభ్యులు అనంతరాజు, మండల అధ్యక్షులు నరసింహారెడ్డి,గుడిబండ జడ్పిటిసి సభ్యుడు భూతరాజు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు అశ్వత్ నారాయణ, మడకశిర మండలం నాయకులు మంజునాథ్, రాజశేఖర్ మరియు స్థానిక మండల నాయకులు ఎంపీటీసీలు, సర్పంచులు, అనుబంధ సంఘాల నాయకులు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సీపీ బలోపేతమే లక్ష్యం

## రచ్చబండ తో ప్రజలలోకి వెళ్తున్నాం.... కాగజ్ ఘర్ రిజ్వాన్

**అనంతపురం, మేజర్ న్యూస్:** వైస్సార్సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మరియు అనంతపురం జిల్లా అధ్యక్షులు మరియు అర్బన్ సమన్వయకర్త అనంత వెంకటరామిరెడ్డి ఆదేశాలు,సూచనల మేరకు బుధవారం అనంతపురం అర్బన్ పార్టీ సచివాలయ స్థాయి కమిటీల నిర్మాణ రచ్చబండ కార్యక్రమంలో భాగంగా1వ డివిజన్ లో 3వ క్లస్టర్ ఇంచార్జి కాగజ్ ఘర్ రిజ్వాన్ క్లస్టర్ కన్వీనర్ ఆలమూరు శ్రీనివాసుల రెడ్డి , 1వ డివిజన్ ఇంచార్జి శేఖర్ బాబు ఆధ్వర్యంలో 1,2 సచివాలయ పరిధిలోని స్థానిక నాయకులు రాజ్ కుమార్ , హనుమంతు మరియు స్థానిక కార్పొరేటర్ లాలప్ప మరియు నాయకులు సమావేశం కావడం జరిగింది... కాగజ్ ఘర్ రిజ్వాన్ మరియు ఆలమూరు శ్రీనివాసుల రెడ్డి , శేఖర్ బాబు మాట్లాడుతూ డివిజన్ స్థాయిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావాలంటే పార్టీ కార్యకర్తలను విస్మరించకుండా, పార్టీ కోసం పాటుపడే వారిని గుర్తించి మహిళలను, యువకులను ఉస్సాహవంతులను కమిటీలో ప్రాధాన్యం కల్పించి పార్టీని బలోపేతం చేయడం ద్వారా వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ మరియు ఆయనను ముఖ్యమంత్రి మరల చేసుకోవాలని కోరడం జరిగింది . అదే విధంగా వారు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్టీ మరింత పటిష్టం చేయాలని ఇప్పుడు కష్టపడే ప్రతి ఒక్కరినీ పార్టీ గుర్తించి అందరికీ గుర్తింపు కార్డులులి ఇవ్వడేమే కాకుండాలి లిఇన్స్యూరెన్స్‌లి సదుపాయం కూడా చేయడం జరుగుతుందని..పార్టీ కార్యకర్తలు ఎవరు భయపడాల్సిన అవసరం లేదని..పార్టీ..అండగా ఉంటుందని..కావునా..ఈ కమిటీలు వీలైనంత త్వరగా పూర్తి చేసి ఇవ్వాలని కోరారు. అందరూ ఆధార్ కార్డు, ఓటర్




కార్డు,కలర్ ఫోటో,పూర్తి అడ్రస్.. ఇచ్చి..స్థానిక నాయకులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 1వ డివిజన్ నాయకులు ఫక్రుద్దీన్ , మసూద్ , రఫీ , అంజి ,శ్రీనివాసులు , ఇర్షాద్ , వీరన్న , మైనుద్దీన్ , ఆసిఫ్ , బసవరాజు ,రమణ రెడ్డి , పద్మావతి , కుల్లాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మోహన్ బాబును వెంటనే అరెస్ట్ చేయాలి

## విద్యార్థి, యువజన సంఘాల డిమాండ్

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** సినీ నటుడు మంచు మోహన్ బాబు యూనివర్శిటీలో జరుగుతున్న ఫీజుల దోపిడీ గురించి ప్రశ్నించడానికి వెళ్లిన విద్యార్థి సంఘాల నాయకులను కిడ్నాప్ చేసి , దాడులకు పాల్పడిన మోహన్ బాబు యూనివర్శిటీ సిబ్బందితో పాటు యజమాని అయిన మోహన్ బాబును వెంటనే అరెస్ట్ చేయాలంటూ ఎస్ఎఫ్ఐ, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ తదితర విద్యార్థి, యువజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. విద్యార్థి సంఘాల నాయకులపై జరిగిన దాడిని ఖండిస్తూ స్థానిక వినాయకసర్కిల్ లో విద్యార్థి యువజన సంఘాల నాయకులు బుధవారం మోహన్ బాబు ఫోటోలను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. మోహన్ బాబును వెంటనే అరెస్ట్ చేయాలని, యూనివర్సిటీలో జరుగుతున్న ఫీజుల దోపిడీ పై సంబంధింత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు బంగి శివ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కావలి కొట్రేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు డిమాండ్ చేశారు. లేని పక్షంలో తిరుపతిలోని మోహన్ బాబు యూనివర్శిటీ వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు వలి, సచిన్, అజయ్, మారుతి, శంకర్, సురేష్, దినకర్, తరుణ్, రాజు, మున్నా, భాను, కుమార్ నాయక్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.






# జాతీయ ఉద్యమానికి తరలిన ఎస్టీయు బృందం

## ఢిల్లీచేరిన కుందుర్పి ఉపాధ్యాయులు

**కుందుర్పి(మేజర్ న్యూస్) :** ఉద్యోగ,ఉపాధ్యాయ, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఢిల్లీలో చేపట్టిన జాతీయ ఉద్యమశీ లో పాల్గొనేందుకు కుందుర్తి మండల ఎస్టీయూ నాయకుల బృందం ఢిల్లీకి చేరుకుంది. దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ ఉద్యోగా,కార్మికులు ఎదుర్కొం టున్న సమస్యలపై ఫ్యాప్టో ఆధ్వర్యంలో దేశరాజధాని ఢిల్లీలో నేడు జరిగే ఉద్యమం లో పాల్గొనేందుకు ఎస్టీయు రాష్ట్రఉపాధ్యక్షులు కే కృష్ణమూర్తి ఆధ్వర్యంలో కుందుర్పి మండల ఎస్టియు ఉపాధ్యాయ బృందం తరలి వెళ్లారు. ఈకార్యక్రమంలో ఎస్టీయు జిల్లా నాయకులు రాధాకృష్ణం రాజు, సుబ్బ రామప్ప, శివలింగప్ప, తిప్పేస్వామి,చెన్నరాయప్ప, జె.క్రిష్ణమూర్తి,మంజునాథ్, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు వినియోగదారుల చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

## రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్.

**ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్:** విద్యార్థి దశనుండే వినియోగదారుల చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం ధర్మవరం మండల వినియోగదారుల సంఘం ఆధ్వర్యంలో ధర్మవరం సూర్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు వినియోగదారుల హక్కులు రక్షణ చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు నరేంద్ర అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వినియోగదారుల సంఘం ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా అనునిత్యం వినియోగదారులు కల్తీ ల వల్ల మోసపోతున్నారని అందువల్ల విద్యార్థులు చట్టాలపై అవగాహనతో కల్తీ రహిత సమాజాన్ని నిర్మించేందుకు పాటుపడాలని తెలియజేశారు. అనంతరం జిల్లా ఉపాధ్యక్షులు అన్నదాతరామిరెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా కన్స్యూమర్ క్లబ్స్ ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ధర్మవరం వినియోగదారుల సంఘం కార్యదర్శి చిన్నప్ప మాట్లాడుతూ ధర్మవరం వ్యాప్తంగా పాఠశాలలందు విద్యార్థులకు వినియోగదారుల హక్కులు బాధ్యతలు అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించామని అందులో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల నందు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు పొందిన వారికి మెమొంటోలు ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి డిస్టిక్ కన్స్యూమర్స్ వైస్ ప్రెసిడెంట్ ఏ రామిరెడ్డి గారు డిస్టిక్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ మెంబర్ బి నారాయణమ్మ గారు ధర్మవరం కన్స్యూమర్స్ మండల్ ప్రెసిడెంట్ ఎస్ గోవిందు హాండ్రఫుల్ ప్రెసిడెంట్ జి కుల్లాయప్ప మండల కన్స్యూమర్ సెక్రెటరీ ట్రెజరర్ ఎస్ శుభహాన్ సభ్యులు పల్లెం జనార్ధన రవీంద్ర మరియు పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



# శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు పిలుపే పరమావధిగా ...

## సొంత ఊరి బడికి 'యువ' బాసట

### మాకొడికి గ్రామం ఉన్నత పాఠశాల కోసం గ్రామ యువకుడు వడ్డే శ్రీనివాసులు తన వంతుగా రూ. 20 వేలు విరాళం



**శెట్టూరు:** గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, జన్మనిచ్చిన ఊరు రుణం తీర్చుకోవాలని కళ్యాణదుర్గం లిఎమ్మెల్యే శ్రీ అమిలినేని సురేంద్ర బాబులి గారు ఇచ్చిన పిలుపు యువతలో స్ఫూర్తిని నింపింది. ఈ పిలుపుకు స్పందించి, మాకొడికి గ్రామానికి చెందిన యువకుడు శ్రీనివాసులు తన సొంత ఊరిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం తన వంతు సాయంగా రూ. లి20,000/- (ఇరవై వేల రూపాయలు) విరాళంగాలి ప్రకటించారు. ఈ మొత్తాన్ని పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దల సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూలి : ఎమ్మెల్యే గారి పిలుపుతో యువత ఇలా ముందుకు రావడం శుభపరిణామం అని, ఈ విరాళం పాఠశాల అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందని కొనియాడారు.

# వై ఎస్ ఆర్ సి పి ప్రధాన కార్యదర్శిగా మీనుగా ఆదినారాయణ ఏకగ్రీవ ఎన్నిక.



**కూడేరు మేజర్ న్యూస్:** పి.నాగిరెడ్డి పల్లి గ్రామ వై ఎస్ ఆర్ సి పి ప్రధాన కార్యదర్శిగా మీనుగా ఆదినారాయణ ఏకగ్రీవ ఎన్నిక.అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాకు ఇచ్చిన ఈ అవకాశాన్ని శక్తి వంచన లేకుండా వైయస్సార్సీపి పార్టీకి అహర్నిశలు కృషి చేస్తానని . ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి, ప్రణయ్ రెడ్డికి ఈ సందర్భంగా ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.

# సిమ్స్ ఆస్పత్రిలో మొదటి క్యాన్సర్ ఆపరేషన్ సక్సెస్

## ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం రోజు 61 ఏళ్ల మహిళకు ద క్యాన్సర్ చికిత్స చేయించుకొని విజయవంతంగా డిశ్చార్జ .......

**అనంతపురం, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కేంద్రం లోని బళ్లారి రోడ్ లో రాచానపల్లి సమీపంలో సిండికేట్ నగర్ వద్ద నూతనంగా నిర్మించిన సిమ్స్ 300 పడకల ఆసుపత్రిలో ఈరోజు బుధవారం సిమ్స్ వైద్యులు మొదటి క్యాన్సర్ ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించి న ఆమె ను డిశ్చార్జ్ చేశారు. అనంత జిల్లాకు చెందిన రమాదేవి షిండే 61 ఏళ్ల మహిళ గత నెల రోజుల నుండి తీవ్రమైన కడుపునొప్పి, మలవిసర్జన లేకపోవడం, ఆకలిగా లేకపోవడం, బరువు తగ్గడం, వంటి జబ్బు తొ బాధపడేది . ఈ విషయమై అనంతపురంలోని పలు ఆసుపత్రులను ఆమె సంప్రదించగా పెద్ద ప్రేగులో క్యాన్సర్ లాగా బ్లాకేజీలు ఉన్నట్లు తేలిందని అక్కడి వైద్యులు చెప్పారు. ఈవిషయమై ఆమె గత వారం క్రితం సిమ్స్ వైద్యులను సంప్రదించి తనకున్న వ్యాధి లక్షణాలను సిమ్స్ వైద్యులకు ఆమె వివరించారు. ఎడమవైపు పెద్దపేగు క్యాన్సర్ ఉండడం వల్ల పెద్దపేగులోని ప్రభావిత భాగాన్ని తొలగించడానికి శస్త్ర చికిత్స అవసరమని చికిత్స చేయకపోతే అడ్డంకులు మరింత పెరిగి ప్రాణాంతక సమస్యలు దారితీస్తాయని స్ట్రోమా అవసరమవుతుందని అందువల్ల పెద్ద పేగులోని క్యాన్సర్ భాగాన్ని తొలగించడానికి మేము ఎడమవైపు హెమీ కొలెక్టమీ శాస్త్ర చికిత్స చేస్తామని సిమ్స్ వైద్యులు సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ షాహిద్,క్రిటికల్ కేర్ సిబ్బంది డాక్టర్ ఏ. సంజనా, డాక్టర్ విజయ్, డాక్టర్ అరుణ్ క్లుప్తంగా రోగికి వివరించగా ఆమె ఆపరేషన్ కు సిద్ధమైంది. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ రోజు కి ఆపరేషన్ విజయవంతం అయ్యి ఆమె విజయవంతంగా డిశ్చార్జ్ అవ్వడం ఎంతో ఆనందంగా ఉందని రమాదేవి పేర్కొన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం రోజు సిమ్స్ ఆస్పత్రిలోమొదటి క్యాన్సర్ కు ఆపరేషన్ రెండురోజులు ముందు నిర్వహించడం విజయవంతం అవ్వడం తొ ఎంతో ఆనందంగా ఉందని వైద్యులు పేర్కొన్నారు. పేద నిరుపేద ప్రజల ప్రాణాలు కాపాడటమే తమ లక్ష్యమని నాణ్యమైన వైద్యాన్ని సరసమైన ధరలకే సిమ్స్ లో అందిస్తామని యాజమాన్యం,వైద్యులు పేర్కొన్నారు.



# ఉపాధి హామీ పథకానికి మోడీ తూట్లు

పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : సిపిఐ మరియు వ్యవసాయ కార్మిక సంఘం ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నాయకులు ఆరోపించారు. మండల కేంద్రమైన పెద్దవడుగూరులో బుధవారం ప్రభుత్వం నూతనంగా విబిజి రాంజీ పేరు మార్చి ఉపాధి హామీ పథకం లక్ష్యాన్ని నీరు కారుస్తోందని కొత్త పథకానికి వ్యతిరేకంగా ఉపాధి హామీ పనుల వద్ద ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రంగయ్య ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి అన్నగిరి పద్మావతి మాట్లాడుతూ దేశంలోని నిరుపేదల వలసల నివారణ గ్రామీణ పేదల ఆర్థిక భరోసా కల్పించిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అని ఈ పథకం వల్ల పేద ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగుపడిందని ఈ విషయంలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని రిజర్వ్ బ్యాంక్ కూడా మెచ్చుకుందని కానీ నేడు కేంద్ర ప్రభుత్వం పథకం పేరు మార్చి చట్టాన్ని మార్చి పేద ప్రజల జీవనాన్ని దెబ్బతీస్తోందన్నారు. ఉపాధి హామీ పనుల కేటాయింపు నిర్వహణ పూర్తిగా కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోకి వెళ్లడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలోకి వెళ్తుందని అప్పుడు రాష్ట్ర అభివృద్ధి కొంతమేరకుంట పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్రంలో ఉన్న అధికార పక్షం ఈ పథకం మార్పు చేయడం విషయంలో భవనం వహించడం అత్యంత దుర్మార్గమన్నారు. పాత పథకంలో రాష్ట్ర ప్రభుత్వం 10% కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు కేటాయింపు జరిగేదని దానిని మార్చి ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం 40% కేంద్ర ప్రభుత్వం 60 శాతం గ్రాంట్ ఇవ్వడం రాష్ట్రాలపై భారం పడుతుందని దీనివల్ల రాష్ట్రానికి తీరని అన్యాయం జరుగుతుందని కేంద్ర ప్రభుత్వం తక్షణమే విబిజి రాంజీ పథకాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు అమలు చేసేంతవరకు రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలకు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు మంచినీళ్ల పార్వతి ప్రసాద్. సిపిఐ మండల కార్యదర్శి వెంకటరాముడు. సిపిఐ సీనియర్ నాయకుడు సూర్యనారాయణ రెడ్డి. తాడపత్రి మండల కార్యదర్శి నాగ రంగయ్య పెద్దపప్పూరు మండల కార్యదర్శి పురుషోత్తం సిపిఐ నాయకులు హుస్సేన్ పీరా నాగేంద్ర ఆదినారాయణ నాగిరాజు ఓబిరెడ్డి కృష్ణ మరియు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.



## ఛలో మంగళగిరి.. చేనేత గర్జనకు తరలిరండి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : చేనేతల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఈనెల 22న మంగళగిరిలో నిర్వహించనున్న 'ఛలో మంగళగిరి.. చేనేత గర్జన' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీరాములు, పామిశెట్టి గోవిందు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయంలో గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీరాములు, గోవిందు మాట్లాడుతూ జాతీయోద్యమంలో కీలక పాత్ర పోషించిన చేనేత వృత్తి నేడు కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాల చేనేత వ్యతిరేక విధానాల కారణంగా తీవ్రమైన సంక్షోభంలో పడిందన్నారు. గత 78 సంవత్సరాలుగా పరిపాలించిన వివిధ ప్రభుత్వాలు జౌళి పరిశ్రమకు అనుకూలంగా వ్యవహరించి, చేనేత రంగాన్ని నిర్లక్ష్యం చేశాయని విమర్శించారు. చేనేత పరిశ్రమ రక్షణకు, చేనేత కార్మికుల జీవన భద్రతకు అవసరమైన న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ చేనేత కార్మిక సంఘ నేసే మధు సహాయ కార్యదర్శి, గుండాశ్రీనివాసులు సహాయ కార్యదర్శి, ఈ. వెంకటరాముడు ఉపాధ్యక్షులు, నాయకులు రామ్ విశాహన్, పెద్ద బాబు, బి. రామాంజనేయులు, రాజా హుస్సేన్ తదితరాలు పాల్గొన్నారు.



## పూల కుంట లో నూతన సి సి రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణానికి భూమి పూజ

హిందూపురం మేజర్ న్యూస్: ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సహాయ సహకారాలతో పంచాయతీరాజ్ నిధుల నుండి విడుదలైన రూ. 20 లక్షల తో రూరల్ మండల పరిధిలోని పూలకుంట గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణానికి బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు గ్రామస్తుల సమక్షంలో గ్రామ సర్పంచ్ మంజునాథ్ సిమెంట్ రోడ్, డ్రైనేజ్ నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. పంచాయతీ రాజ్ నిధుల నుండి విడుదలైన రూ. 20 లక్షల తో మాజీ సర్పంచ్ ఆదిరెడ్డి ఇంటి నుండి శివాలయం వరకు సిమెంట్ రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని గ్రామ సర్పంచ్ మంజునాథ్ తెలిపారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సహాయ సహకారాలతో గ్రామ పంచాయతీలో కనీస మౌలిక సదుపాయాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి ప్రజలకు సహకరించడం జరుగుతుందని తెలిపారు. పుష్కలంగా తాగునీరు సౌకర్యం, డ్రైనేజీలు, వీధులు శుభ్రపరచడం పనులు ఎప్పటికప్పుడు చేపట్టడం తో పాటు అవసరమైన ప్రాంతాలలో నూతనంగా సిమెంట్ రోడ్డు, డ్రైనేజ్ నిర్మించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా అర్హులందరికీ ఇంటి స్థలాలు, పక్కా గృహాల నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని గ్రామ సర్పంచ్ మంజునాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు రామకృష్ణారెడ్డి, నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.



## నేడు ఎం.ఆర్.పి.ఎస్, అనుబంధ సంఘాల మండల ముఖ్య నాయకుల సమావేశం..

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులువిజయ్, ఉపాధ్యక్షులు కమ్మూరు రాము పిలుపు..

కూడేరు మేజర్ న్యూస్: ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలం ఎం ఆర్ పి ఎస్ నూతన మండల అత్యవసర కార్యవర్గ సమావేశం, గురువారం ఉదయం తొమ్మిదిన్నర గంటలకు శ్రీ జోడు లింగాల సంగమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణమునందు సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, మండల అధ్యక్షులు కర్తల్లపల్లి విజయ్ కుమార్, మండల ఉపాధ్యక్షులు కమ్మూరు రాము, విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంతపురం జిల్లా ఎం ఆర్ పి ఎస్ అధ్యక్షులు హరి గోపాల్, ఆయనతోపాటు వివిధ నియోజకవర్గాల ఇన్చార్జీలు జిల్లా ఎంఆర్పిఎస్ అనుబంధ సంఘాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని, వారు తెలియజేశారు. ముఖ్యముగా కూడేరు మండలం నందు ఎం ఆర్ పి ఎస్ గ్రామస్థాయి నుండి ప్రతి గ్రామంలో కమిటీలు ఏర్పాటు చేసి దళితుల అభ్యుదయ కోసం దళితుల హక్కుల కోసం పోరాటాలు చేయాలని. దళితులపై జరుగుతున్న దాడులను ప్రభుత్వం నియంత్రించాలని. పలు దళిత హక్కుల పోరాటంపై జిల్లా నాయకులు తో అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని. కావున కూడేరు మండల వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కమిటీ నాయకులు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని వారు తెలియజేశారు..






## విధి నిర్వహణలో డిఎస్పీ మహబూబ్ బాషా సేవలు అభినందనీయం

### – దళిత ,గిరిజన సంఘాల జేఏసీ చైర్మన్ రవిరాజ్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : విధి నిర్వహణలో మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ మహబూబ్ బాషా ఉత్తమ సేవలను అందిస్తున్నారని దళిత గిరిజన సంఘాల జేఏసీ చైర్మన్ రవిరాజ్ పేర్కొన్నారు. బుధవారం నగరంలోని స్థానిక మహిళా పోలీస్ స్టేషన్లో డీఎస్పీ మహబూబ్ బాషాను దళిత, గిరిజన సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రవిరాజ్ మాట్లాడుతూ వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్ కు మహిళలు, ప్రజల సమస్యలను.. ఎంతో ఓర్పుగా విని.. వివాదాలకు తావు లేకుండా.. సామరస్యంగా పరిష్కరిస్తూ... డిఎస్పి మహబూబ్ భాషా ఉత్తమ సేవలు అందిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దళిత గిరిజన సంఘాల నాయకులు నెరమెట్ల యల్లన్న, వెంకటాపురం చంద్ర, నగేష్, పెద్దరాజు విశ్వనాథ్ సంజీవులు తదితరులు పాల్గొన్నారు.

## గాడి తప్పుతున్న మూడు పార్టీల పాలన విధానం

గుంతకల్ అర్బన్ మేజర్ న్యూస్ : రాష్ట్రంలో మూడు పార్టీల విధానం గాడి తప్పుతుందని సిపిఐ నాయకులు పేర్కొన్నారు. పట్టణంలోని స్థానిక బిటి పక్కిరప్ప భవన్లో బుధవారం పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్ హాజరై మాట్లాడుతూ.. రాష్ట్రంలో మూడు పార్టీల పాలన మూడు రైలు ఇంజన్లు పట్టాలు ఎలా తప్పుతాయో ఆ విధంగా ఈ మూడు పార్టీలు గాడితప్పాయని, ఆ విధంగా ఉంది వీళ్ళ పరిపాలన అని మండిపడ్డారు. ఈ మూడు పార్టీలు ప్రజ పరిపాలన చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి నడిప కుండా వారు ఇచ్చినటువంటి హామీలు మరిచి రాష్ట్రంలో పరిపాలన లేకుండా మూలన పడిపోయిందని పేర్కొన్నారు. రెవెన్యూ డిపార్ట్మెంట్లో ఒక్క పనులు కావడంలేదని ప్రతి సోమవారం ప్రజలు గ్రీవెన్స్ లో సమస్యల మీద ఎక్కువ సంఖ్య లో పోతున్నారు కానీ గ్రీవెన్స్ లో అర్జీలు మాత్రమే తీసుకుంటున్నారు తప్ప వారి యొక్క సమస్యలను పరిష్కరించడం లేదని వాపోయారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బి గోవిందు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్రస్వామి, ఏఐటీయూసీ జిల్లా నాయకులు మహేష్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, రాష్ట్ర సమితి సభ్యులు మురళీకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దేవేంద్ర, మండల సహాయ కార్యదర్శి రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.




# గిరిజన సంక్షేమంపై ప్రత్యేక దృష్టి

## – సమీక్షలు కీలక నిర్ణయాలు

కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ : పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో గిరిజన సంక్షేమ శాఖ చైర్మన్ వెంకటప్ప ఆధ్వర్యంలో ఈ సమీక్ష సమావేశం జరిగింది. గిరిజనుల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా గిరిజన సంక్షేమ శాఖపై నిర్వహించిన సమీక్ష సమావేశం కీలక నిర్ణయాలకు వేదికగా నిలిచింది. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ చైర్మన్ వెంకటప్ప మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో అమలవుతున్న పథకాలు కాగితాలకే పరిమితం కాకుండా నేరుగా లబ్ధిదాల వరకు చేరాలని సమావేశంలో స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. విద్య ఆరోగ్యం ఉపాధి గృహ నిర్మాణం వంటి అంశాల్లో గిరిజనులకు అందాల్సిన సదుపాయాల అమలుపై అధికారులు విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా గిరిజన విద్యార్థుల వసతి గృహాలు, స్కాలర్షిప్ పంపిణీ పోషణ కార్యక్రమాల క్రోగతిని సమీక్షించారు ఎక్కడైనా జాప్యం నిర్లక్ష్యం ఉంటే కఠిన చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు. అడవి ప్రాంతంలో మౌలిక సదుపాయాలు అభివృద్ధికి ప్రాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని, త్రాగునీరు రహదారులు విద్యుత్ సదుపాయాల పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. గిరిజన యువతకు నైపుణ్యాభివృద్ధికి శిక్షణలు అందించి ఉపాధి అవకాశాలు కల్పించాలన్న అంశంపై కూడా స్పష్టమైన దిశా నిర్దేశం చేశారు. సమీక్ష సమావేశంలో గిరిజనులు ఎదుర్కొంటున్న భూ సమస్యలు, జీవనోపాధి ఇబ్బందులపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలని ప్రతి పథకం పురోగతిపై నెలవారి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ముఖ్యంగా ఈ సమైక్య సమావేశం గిరిజనుల అభివృద్ధికి మరింత ఊపు నిచ్చేలా మారిందని ప్రభుత్వ లక్ష్యాల సాధనకు అధికారులు బాధ్యతతో పనిచేయాల్సిన అవసరం ఉందని సమావేశంలో స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వసంత్ బాబు, డి.ఎస్.పి రవిబాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మీదేవి, 5 మండలాల అధికారులు, ఐకెపి మెడికల్ ఐసిడిఎస్ అన్ని శాఖ ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వైసిపి మహా పాపం మాసిపోనిది..

పాలు లేవు.. వెన్నెలేదు.. అయినా నెయ్యి సృష్టించారు...
జంతువులకు కొవ్వుతో తయారైన రసాయనాలు ఉన్నాయని సిట్ స్పష్టం చేసినా...
బుకాయిస్తున్న వైసిపి నాయకులు...
భక్తుల మనోభావాలు దెబ్బతీసిన జే బ్యాచ్ మూల్యం చెల్లించుకోక తప్పదు...
ముఖ్యమంత్రి చంద్రబాబు.. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లను విమర్శిస్తే తిప్పి కొడతాం..
జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టీ.సి.వరుణ్




అనంతపురం మేజర్ న్యూస్ : తిరుమల లడ్డూ ప్రసాదం కోసం వైసీపీ హయాంలో నెయ్యి సరఫరా కాంట్రాక్ట్ లో తీవ్ర అవినీతి, అధర్మ చర్యలు చోటు చేసుకున్నాయి. అసలు ఆవులుగానీ, డెయిరీ వ్యాపారంగానీ లేని కంపెనీలకు ఆవు నెయ్యి సరఫరా కాంట్రాక్ట్ కట్టబెట్టారు. ఆ సంస్థలకు కనీసం పాలు సేకరించే వ్యాపారం కూడా లేదు. ఇందుకోసం నిబంధనలను అడ్డగోలుగా మార్చేశారని జనసేన జిల్లా అధ్యక్షులు అహుడ చైర్మన్ టీ.సి.వరుణ్ అన్నారు. బుధవారం స్థానిక సప్తగిరి సర్కిల్ జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆవు... పాలు... పెరుగు... వెన్న లేకుండానే 60 లక్షల కిలోల నెయ్యి ఏ విధంగా సరఫరా చేశారని ప్రశ్నించారు. వాళ్ళు ఇచ్చిన నెయ్యిలో ప్రతి చుక్కా కల్తీయే. కెమికల్స్ తో తయారు చేసిన ద్రవ్యాన్నే నెయ్యిగా సరఫరా చేశారు. మోనో గ్లిజరైడ్స్, లాక్టిక్ యాసిడ్, బీటా కెరోటిన్, ఎసిటిక్ యాసిడ్, పామ్ కెర్నల్ ఆయిల్ లాంటివి వాడి ఆ సింథటిక్ నెయ్యి చేశారని సిట్ చెప్పింది. జంతు కొవ్వులతో తయారైన రసాయనాలు అందులో ఉన్నాయని తేల్చిందన్నారు. ఇన్ని వాస్తవాలు ఉన్నా వైసీపీ ఇంకా బుకాయింపు మాటలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తోందని దుయ్యబట్టారు. భరత్ భాయ్ ఠాగూర్ అనే హవాలా ఏజెంట్ ద్వారా రూ.12 కోట్ల 55 లక్షలు వైసీపీ పెద్దలకు చేరాయని అని గుర్తించారు. ఈ కల్తీ నెయ్యి సరఫరా చేసిన వైష్ణవి డెయిరీ, భోలే బాబా డెయిరీలకు అండగా నిలిచిన పెద్దలు వైసీపీ ప్యాలెస్ లోనే ఉన్నారు. ఈ వాస్తవాలు బయటకు వస్తాయనే భయంతోనే వైసీపీ వాళ్ళు భుజాలు తడుముకొంటూ గోలగోల చేస్తున్నారన్నారు. తిరుపతిలో ఉన్న డ్రామా ఆర్టిస్టు, ఒంగోలులో ఉన్న దొంగ భక్తుడు కథలు, వాళ్ళు ఈ కల్తీ దందాను ఎలా నడిపారో, వాటి నుంచి వచ్చిన కోట్లను ప్యాలెస్ కు ఎలా తరలించారో బయటకు వస్తాయని చెప్పారు. వెంకటేశ్వరస్వామి అంటే నమ్మకం లేక, కనీసం డిక్లరేషన్ పై సంతకం కూడా పెట్టని జగన్.... హిందువులకు పరమ ప్రియమైన శ్రీవారి ప్రసాదం తయారీని అక్రమ మార్గానికి ఎంచుకోవడం ఓ కుట్రగానే భావించాలి. హిందువులన్నా, వారి మనోభావాలన్నా, నమ్మకాలన్నా జగన్ కు ఏ మాత్రం పట్టదు. హిందువులను ఏమన్నా, ఏమి చేసినా వారిలో చైతన్యం కలగదు అనే భావన జగన్ కు ఉందని విమర్శించారు. ఇప్పుడు వైసీపీ వాళ్ళు దొంగే దొంగ అన్నట్లు ప్రవర్తిస్తున్నారు. ఓ ఇంట్లో జరిగిన దొంగతనం కేసులో పోలీసులు దొంగను పట్టుకున్నారు. కోర్టులో ప్రవేశపెట్టారు. కోళ్ళు, దూడలను ఎత్తుకోపోయాడు అని కేసు కట్టారు. జడ్జి గారికి ఏదో సందేహం మొదలైంది. కేసును మరింత లోతుగా దర్యాప్తు చేయాలని పోలీసుల్ని ఆదేశించారు. విషయం బయటకు వచ్చింది. అన్ని పేపర్లల్లో, టీవీల్లో దొంగ విషయం ప్రపంచానికి తెలిసింది. జడ్జి ఆదేశాల మేరకు పోలీసులు కేసును బాగా లోతుగా దర్యాప్తు చేస్తే కోళ్ళు, దూడలు కాదు... ఆ ఇంట్లో ఉన్న బంగారం, నగదు కూడా దోచేశాడు అని గుర్తించి కోర్టుకు చెప్పారు. కానీ దొంగ మాత్రం.... నేను కోళ్ళు, దూడలు ఎత్తుకుపోలేదు.. అంత చిల్లర దొంగను కాదు... బంగారం, డబ్బులు దోచేశాను. కాబట్టి దొంగతనం కేసులో నిర్దోషిని చూశారా అంటూ జనానికి చెప్పుకోవడం మొదలుపెట్టాడట. ఇదీ దొంగ వైసీపీ నాయకులు అసలు బాగోతం అని టీ.సి.వరుణ్ ఉదాహరణగా చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేస్తే తిప్పి కొడతాం.. కల్తీ నెయ్యి విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లిన పవన్ కళ్యాణ్ మీద విమర్శలు చేయడం అర్థరహితం. వైసీపీ వాళ్ళు అధికారంలో ఉండి ఘోరాలు చేశారు. ఆ తరవాత అధికారంలోకి వచ్చింది కూటమి. మా పాలనలో పరిశీలన చేయగానే వాస్తవాలు బయటపడ్డాయి. వాటిని చూసి చలించిపోయి శ్రీ వేంకటేశ్వర స్వామిని వేడుకొంటూ గత పాలకులు చేసిన తప్పిదాలను మన్నించమని 2024 సెప్టెంబర్, అక్టోబర్ మాసాల్లో ప్రాయశ్చిత్త దీక్ష చేశారు. ఆ దీక్షను కూడా వైసీపీ వాళ్ళు తప్పుబడుతున్నారు. అంటే వాళ్ళకు దేవుడంటే భక్తి, భయం లేవు. ధర్మం మీద విశ్వాసం లేవు. ఎందుకంటే వాళ్ళు పాపాలు చేసినవాళ్లు కాబట్టి. వైసీపీ పాలనలో సకల శాఖ మంత్రిగా ఉన్న సజ్జల రామకృష్ణా రెడ్డి ఇప్పుడు – కల్తీ సహజమే అని కామెంట్ చేస్తున్నారు. అంటే వీళ్ళకి ప్రజల మీదా, చట్టం మీదా, ధర్మం మీదా కనీసం గౌరవం బాధ్యత లేవన్నారు. మహా పాపం చేసింది కాక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేస్తే తిప్పి కొడతామని టీసి వరుణ్ ఘాటుగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, జనసేన ప్రధాన కార్యదర్శి కుమ్మర నాగేంద్ర, పత్తి చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శులు సంజీవ రాయుడు, ఇండ్ల కిరణ్ కుమార్, సిద్ధు, సీనియర్ నాయకులు లక్ష్మీపతి, చైతన్య కృష్ణ, జిల్లా సహాయ కార్యదర్శులు జయమ్మ, అవుకు విజయకుమార్, ముప్పూరి కృష్ణ, నగర ఉపాధ్యక్షులు సదానందం, గ్రంధి దివాకర్, నగర ప్రధాన కార్యదర్శులు మేదర వెంకటేష్, హుస్సేన్, కే ఎల్ ఎన్ చోటు, దారాజ్ భాష నగర కార్యదర్శులు విశ్వనాధ్, వల్లంశెట్టి వెంకటరమణ, సంపత్, ఆకుల అశోక్, కార్యక్రమాల కమిటీ సభ్యులు సంతోష్, డివిజన్ ఇంచార్జ్ లు సుంకర ప్రసాద్, రమణ, హిద్దు, గోవర్ధన్, సాయి, వంశీకృష్ణ, హరికృష్ణ, ఉదయ్, వీరమహిళలు అనసూయ, దాసరి సరిత, శ్యామల, మంజుల, సుందరి, శరణ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటప్పను కలిసిన, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుల్లాయప్ప

కళ్యాణదుర్గం రూరల్ మేజర్ న్యూస్: ఎస్టి వర్గాలకు జరుగుతున్న అన్యాయాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటప్పను ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుల్లయప్ప శుక్రవారం ఆర్ అండ్ బి గృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా కుల్లాయప్ప మాట్లాడుతూ ఎస్టీ వర్గీకరణములు



ఉపకులాలకు న్యాయం ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ఎస్టీలకు పూర్తిస్థాయిలో అందజేయడం లేదని చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా విద్యా ఉపాధి అమలులో తీవ్ర అసమానతలు కొనసాగుతున్నయని తెలిపారు. ఎస్టీలకు చట్టపరమైన హక్కులు ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో అవి అమలు కావడం లేదని అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంశాలపై ఎస్టీ కమిషన్ స్వయంగా పర్యవేక్షణ చేసి వానికి స్పష్టమైన సూచనలు ఇవ్వాలని కోరారు.

## రొళ్ల మండల ఎంపీపీ, వైస్ ఎంపీపీ ఎన్నికలు ఏకగ్రీవం.

– ఎంపీపీగా సుమ నాగరాజు, వైస్ ఎంపీపీ లుగా బోయ లింగరాజు, సౌమ్య.

రొళ్ల, మేజర్ న్యూస్: స్థానిక మండల కేంద్రంలో ఉన్న మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద బుధవారం ఎంపీపీ, వైస్ ఎంపీపీల ఎన్నికలు ప్రొసిడింగ్ ఆఫీసర్ రామకృష్ణయ్య ఆధ్వర్యంలో ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. మండల పరిధిలోని హులి కుంట గ్రామ పంచాయతీకి చెందిన ఎంపీటీసీ సుమ నాగరాజు ను సభ్యులు ఎంపీపీగాను,గుడ్డిగూర్కి, రొళ్ల గ్రామ పంచాయతీలకు చెందిన ఎంపీటీసీలు సౌమ్య, బోయలింగరాజు ను వైస్ ఎంపీపీలుగా ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకున్నారు. అనంతరం ఎన్నికైన సభ్యులకు ఎన్నికల అధికారి రామకృష్ణయ్య ప్రొసీడింగ్ కాపీలను అందచేశారు.



## పన్నెండవ పిఆర్సీ కమీషన్ ను నియమించి ముప్పై శాతం మధ్యంతర భృతి ప్రకటించాలి

స్కూల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాడిశెట్టి శ్రీనివాసులు

పెనుకొండ, మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించి పన్నెండవ పిఆర్సీ కమిషన్ ను నియమించి ముప్పై శాతం మధ్యంతర భృతి వెంటనే ప్రకటించాలని స్కూల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాడిశెట్టి శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్కూల్ టీచర్స్ అసోసియేషన్ సభ్యత్వ నమోదులో భాగంగా రాంపురం, కురుబవాండ్లపల్లి, మునిమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, వెంకటరెడ్డిపల్లి, శెట్టిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలు మరియు గుట్టూరు, మరవపల్లి, కొండంపల్లి, హనుమపల్లి తదితర ప్రాథమిక పాఠశాలలు సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ పదకొండవ పిఆర్సీ కాల పరిమితి 2023 జూన్ నాటికి ముగిసిందని జులై 1 2023 నుండి పన్నెండవ పిఆర్సీ అమలు కావాల్సి వుండగా రెండున్నర సంవత్సరాలు దాటినా నేటికీ కనీసం పిఆర్సీ కమీషన్ ను నియమించకపోవడంతో ఉద్యోగ ఉపాధ్యాయులు ఆర్థికంగా ఎంతో నష్ట పోతున్నారన్నారు. ఇప్పటికే మూడు డిఏ లు పెండింగ్ లో వున్నాయని జనవరి నుండి మరొక డిఏ ఇవ్వాల్సి వుంటుందని తెలిపారు. గత మూడు సంవత్సరాల నుండి ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించి సరెండర్ లీవ్ బిల్లులు చెల్లించలేదని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బోధనేతర పనుల వలన బోధనా సమయం వృధా అవుతున్నదని ఉపాధ్యాయులను కేవలం బోధనకే పరిమితం చేసినప్పుడే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. టెట్ విషయంలో ఇన్ సర్వీసు ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారని కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి టెట్ మినహాయింపు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. డిఏ బకాయిలు అందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సి నరేష్ కుమార్, జిల్లా కార్యదర్శి మఠం రుద్రేష్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్ విజయకుమార్, హెచ్ బాబు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యస్ రాజేంద్రప్రసాద్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రేపు మంత్రి సత్యకుమార్ యాదవ్ ధర్మవరం రాక


– 2రోజులపాటు నియోజకవర్గంలో పర్యటన



శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్ శుక్రవారం నుంచి రెండు రోజులపాటు ధర్మవరం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. శుక్రవారంఉదయం 10:30 నిమిషాలకు ముదిగుబ్బ మండలంలోని గుంజేపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న 22-ఏ (ప్రొసీడింగ్స్ -- పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు.మధ్యాహ్నం 3:00 గంటలకు బత్తలపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న విక్షిత్ భారత్--రోజ్‌గార్ మరియు అజీవికా మిషన్ గ్రామీణ పథకం అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 5:00 గంటలకు ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో ఏర్పాటుచేసిన బీజేపీ మండల అధ్యక్షుల సమావేశంలో పాల్గొంటారు. శనివారం ఉదయం 10:30 నిమిషాలకు ధర్మవరం రూరల్, రావులచెరువులో పట్టాదార్ పాస్‌బుక్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 3:00 గంటలకు అనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాలలో నిర్వహిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాలసిల్వర్ జూబ్లీ వేడుకలలో పాల్గొంటారు.సాయంత్రం 4:00 గంటలకు అనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాల ఆడిటోరియంలో బడ్జెట్ పై ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొంటారని బిజెపి కార్యాలయ సిబ్బంది పేర్కొన్నారు.

## కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా గోవిందుగంగులప్ప.

తాడిపత్రి మేజర్ న్యూస్ ; జిల్లా కిసాన్ మోర్చా నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు.



ఈ సందర్భంగా గోవిందుగంగులప్పను కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా, అలాగే చిత్ర సురేంద్రను జిల్లా కార్యవర్గ సభ్యునిగా నియమించారు. ఈ నియామకాలు రైతుల సమస్యలపై పోరాటాన్ని మరింత బలోపేతం చేస్తాయని పార్టీ నాయకులు తెలిపారు. నూతన బాధ్యతలు స్వీకరించిన గోవిందుగంగులప్ప, మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించినందుకు పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తమ పదవులకు పూర్తి న్యాయం చేస్తూ, అన్నదాతల పక్షాన నిలుస్తామని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. వీరి నియామకం పట్ల స్థానిక నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు , రైతుల హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

# తిరుమల లడ్డు కల్తీ చేయలేదని వైసీపీ వాళ్లు చెప్పడం సిగ్గుచేటు

## జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** తిరుమల లడ్డు కల్తీ చేయలేదని వైసీపీ వాళ్లు చెప్పడం సిగ్గుచేటని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూధన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు జనసేన పార్టీ కార్యాలయం లో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల వైసీపీ వాళ్ళు తిరుమల లడ్డులో కల్తి నెయ్యి చేయలేదని అసత్య ఆరోపణలు చేస్తున్నారని, కల్తీ చేయకపోతే వాళ్లు అలిపిరి మెట్ల దగ్గర ప్రమాణం చేసేకి సిద్ధంగా ఉన్నారా అంటూ సవాల్ విసిరారు. అదే విధంగా కల్తీ చేశారని ప్రమాణం చేసేకి మేము సిద్ధంగా ఉన్నామని మీరు చేసిన కల్తి నెయ్యి దోపిడీని బట్టబయలు చేశామని స్పష్టం చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై లేనిపోని ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని వారు హెచ్చరించారు.



తిరుమల కల్తీ లడ్డు వాస్తవం అని ఇప్పటికైనా ఒప్పుకుని ప్రజలకు క్షమాపణ చెప్పాలని వారు హితవు పలికారు. అదే విధంగా తిరుమల దేవస్థానంలో గత ప్రభుత్వ హయాంలో శ్రీవారి లడ్డు తయారీలో నెయ్యకు బదులు రసాయనాలతో కూడిన సింథటిక్ పదార్థాలు కలిపి నెయ్యి తో కల్తీ లడ్డూలను తయారు చేసి, భక్తుల మనోభావాలను దెబ్బతీశారని వారి మండిపడ్డారు. వెంకటేశ్వర స్వామి భక్తులను, హిందువులను హిందూ సాంప్రదాయాలను, తిరుమల లడ్డును వైసీపీ వాళ్ళు అపవిత్ర చేశారని, ఇటీవల సిట్ దర్యాప్తులో లడ్డు తయారీలో ఒక్క చుక్క ఆవు పాలు లేకుండా, వినియోగించారని కుండబద్దలు కొట్టినట్టు చెబుతున్నప్పటికీ, వైసీపీ శ్రేణులు దీన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని వారు మండిపడ్డారు. తిరుమల లడ్డు ప్రసాదం కోసం వైసీపీ హయాంలో నెయ్యి సరఫరా కాంట్రాక్టుల్లో తీవ్ర అవినీతి, అధర్మ చర్యలు చోటు చేసుకున్నాయని తెలిపారు. వైసీపీ పాలనలో అన్ని శాఖల మంత్రిగా ఉన్న సభ్యుల రామకృష్ణారెడ్డి ఇప్పుడు కల్తీ సహజమే అని చెబుతున్నారు. అంటే వీళ్ళకి ప్రజల మీద చట్టం మీద, ధర్మం మీద కనీస గౌరవం బాధ్యతలు అస్సలు లేవని స్పష్టమైంది అన్నారు.అదేవిధంగా రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ వ్యక్తిగత అంశాలను పార్టీకి రుద్దడం సరికాదని అది ఆయన వ్యక్తిగత విషయం అయినప్పటికీ ఆయన్ను పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనవద్దని పార్టీ అధిష్టానం తెలియజేసిందని తెలిపారు. ఈ మొత్తం వ్యవహారాన్ని త్రిసభ్య కమిటీ పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు.


# రఫీక్ అహ్మద్ ఆత్మకు శాంతి చేకూరాలని వేసవిబడి విద్యార్థులు ప్రార్థన.



**హిందూపురం రూరల్ మేజర్ న్యూస్:** సత్య సాయి జిల్లా సీనియర్ కరాటే మాస్టర్ రఫీక్ అహ్మద్ స్థానిక పట్టణంలో ఉన్న మార్గదర్శి విద్యానికేతన్ నిర్వాహకులు కె.మాళప్ప ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వేసవిబడి విద్యార్థులకు 2006 ఏడాది నుండి ప్రతి ఏటా వేసవి సెలవులలో ఉచిత కరాటే విద్య అందించారు.ప్రస్తుతం ఆయన లేని లోటు పూడ్చలేనిదని కె.మాళప్ప పేర్కొన్నారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థన చేస్తూ వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించాలని వేసవి బడి విద్యార్థుల తరపున భగవంతుణ్ణి ప్రార్థన చేశారు.క్రమశిక్షణతో కూడిన మార్గనిర్దేశం ఎప్పటికీ మరువలేనివి.రఫీక్ అహమ్మద్ స్వర్గస్తులయ్యారన్న విషాద వార్త ఆయన శిష్య బృందంకు తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. ఈ వార్త తెలుసుకున్న ఏపీ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కరాటే మాస్టర్లు, శిక్షకులు మరియు కరాటే కుటుంబ సభ్యులందరూ గాఢమైన దుఃఖంలో మునిగిపోయారు. కరాటే రంగానికి ఆయన అందించిన సేవలు, శిష్యుల పట్ల చూపిన అపారమైన ప్రేమ, క్రమశిక్షణతో కూడిన మార్గనిర్దేశం ఎప్పటికీ మరువలేనివి. ఇలాంటి మంచి మనసు కలిగిన గొప్ప గురువు ఇక అందరి మధ్య లేకపోవడం కరాటే కుటుంబానికి తీరని లోటు. బుధవారం స్వర్గీయులైన రఫీక్ అహమ్మద్ ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు మరియు శిష్యులకు పట్టణ ప్రజలు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గురువు చూపిన మార్గం, నేర్పిన విలువలు రాబోవు తరాలకు ఎల్లప్పుడూ దారి చూపుతూనే ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నామని శిష్యబృందం పేర్కొన్నారు.

# అక్షరాంధ్ర కార్యక్రమం పై గ్రామ సచివాలయ సిబ్బందికి సూచనలు....

**లేపాక్షి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోగల గ్రామ సచివాలయ సిబ్బందికి అక్షరాంధ్ర కార్యక్రమం పై సూచనలు సలహాలు తీసుకోవడం జరిగింది , స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీడీవో ఆధ్వర్యంలో ఉల్లాస అక్షరాంధ్ర కార్యక్రమం తో మండలంలో 2000 మందికి కార్యక్రమం ద్వారా చదువు నేర్పడం జరుగుతుందని డివిజన్ సూపర్వైజర్ వరప్రసాద్ తెలిపారు , సర్వే చేసిన డేటా తొందరగా అప్లోడ్ చేయాలని గ్రామ సచివాలయ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్ల, సిబ్బందికి తెలిపారు, ఈ కార్యక్రమం ద్వారా ప్రతిరోజు సాయంత్రం 5 గంటల నుండి 8 గంటల్లోపు వాలంటీర్ ద్వారా చదువు నేర్పించాలని తెలిపారు, ఆడియో లెసన్స్, వీడియో పాటలు వర్క్ బుక్ ద్వారా ఏ విధంగా నేర్పించాలని సిబ్బందికి తెలియజేశారు, ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన ఆనిమేటర్లు చురుగ్గా పాల్గొనాలని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఏపీఎం సువర్ణ, సచివాలయ సిబ్బంది, వెలుగు ఆనిమేటర్లు పాల్గొనడం జరిగింది.





# వివాహ రిసెప్షన్ శుభ కార్యక్రమంలో పాల్గొన్న

## సింగల్ విండో ప్రెసిడెంట్ గణేష్

**అమరాపురం మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గౌడనకుంట తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు, రేషన్ షాప్ డీలర్ నాగరాజు సోదరి వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అమరాపురం మండలం తెలుగుదేశం పార్టీ మాజీ మండల కన్వీనర్ సింగల్ విండో ప్రెసిడెంట్ గణేష్ తోటి నాయకులతో కలిసి పాల్గొన్నారు. హాజరైన అతిథులకు పూలమాలలు వేసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల డీలర్ సంఘం అధ్యక్షులు తిప్పేస్వామి, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు నాగోనపల్లి మంజునాథ్, రఘునాథ్, సీనియర్ నాయకులు సన్నలింగప్ప, మాజీ మండల ప్రధాన కార్యదర్శి జయరాం, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రదీప్, రెడ్డి, జయప్ప, రామలింగప్ప, మూర్కనప్ప రజితర నాయకులు పాల్గొన్నారు.

# నీటి ఎద్దడిని నివారించిన జనసేన నాయకులు..

## రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ కు ధన్యవాదాలు తెలిపిన గ్రామస్తులు



**అనంతపురం మేజర్ న్యూస్ :** కొత్త చెరువు మండలం బండ్ల పల్లి పంచాయతీ ఎర్రబెల్లి గ్రామం లో గత కొన్ని రోజులుగా బోరు పని చేయక నీరు రాక ఇబ్బంది పడుతున్నారు. విషయం తెలుసుకున్న జనసేన నాయకులు పంచాయతీ రాజ్ అధికారులు, రూరల్ వాటర్ సప్లయ్ అధికారులకు చెప్పడంతో అధికారు లు స్పందించి వెంటనే బోరు వేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పుట్టపర్తి నియోజకవర్గం ఇంచార్జి పత్తి చంద్రశేఖర్, సింగిల్ విండో డైరెక్టర్ నారాయణస్వామి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పూల గోవర్ధన్ హనుమంత్ నాయక్ వెంకటేష్ నాయక్ ఐటీ వింగ్ ఇంచార్జి విష్ణువర్ధన్ ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు జనసేన నాయకులు, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# అనంతపురం అండర్ 12 జోన్ విన్నర్స్ తపోవనం అకాడమీ జట్టు

**అనంతపురం మేజర్ న్యూస్:** ఏ డి సి ఏ నిర్వహించిన శ్రీనివాసులు మెమోరియల్ అండర్ 12 బాలుర విజేతగా తపోవనం జట్టు నిలిచింది. ఫైనల్ మ్యాచ్ లో ఏ ఎస్ వి రాప్తాడు జట్టుపై తపోవనం జట్టు 53 రన్స్ తేడాతో ఘనవిజయం సాధించి టోర్నమెంట్ లో విజేతలు గా నిలిచినది. టోర్నమెంట్ లో వరుసగా అద్భుత విజయాలతో ఫైనల్ కు చేరి విన్నర్స్ ట్రోఫీ ను కైవసం చేసుకుంది. ఫైనల్ ముగింపు కార్యక్రమానికి ఏడిసిఏ సెక్రటరీ యుగంధర్ రెడ్డి, టిసియే కోచ్ లు శివ, క్రాంతి, కోచ్ లు ప్రవీన్, జోషి పాల్గొన్నారు.



# అమరావతికి తరలి సాగునీటి సంఘం అధ్యక్ష,ఉపాధ్యక్షులు

**కుందుర్పి(మేజర్ న్యూస్) :** అమరావతిలో నేడు జరగనున్న సాగునీటిసంఘం అధ్యక్షులు,ఉపాధ్యక్షులు సమావేశానికి మండలం నుండి సంబంధించి చేరువకట్ట ప్రజాప్రతినిధులు తరలివెళ్లారు. ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత బస్సుల్లో మండలంలోని కుందుర్పి, మల్లయనూరు,నిజవల్లి ఆయకట్ట చెరువుల అధ్యక్ష, ఉపాధ్యక్షులు డైరెక్టర్లు తరలి వెళ్లారు.ఈసందర్భంగా కుందుర్పి మండలిచెరువు కమిటీ అధ్యక్షులు రామ్మూర్తి నాయుడు మాట్లాడుతూ రాష్ట్రఅభివృద్ధిలో భాగంగా చెరువుకట్టల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ చూపడం సంతోషమన్నారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సహకారంతో చెరువు కమిటీల ఆధ్వర్యంలో మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు.



# ఖాళీ స్థలం కోసం టెండర్ నోటిఫికేషన్ విడుదల



**లేపాక్షి మేజర్ న్యూస్:** మహాశివరాత్రి పండుగ సందర్భంగా లేపాక్షి ఆర్టీసీ బస్టాండ్ నందు ఖాళీ స్థలంలో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసేందుకు టెండర్ నోటిఫికేషను విడుదల చేస్తున్నట్లు డిపో మేనేజర్ శ్రీకాంత్ తెలిపారు టెండర్ ఫారాలు డిపో మేనేజర్ కార్యాలయం నందు ఎటువంటి రుసుము లేకుండా పొందవచ్చని తెలిపారు. భర్తీ చేసిన సీల్ టెండర్ ఫారాలు సీల్డ్ బాక్స్ నందు 6వ తేదీ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల లోపు వేయాలని ఆయన పేరు కొన్నారు సీల్ టెండర్ బాక్స్ లో వేసిన టెండర్లను అదేరోజు సాయంత్రం ఓపెన్ చేసి అర్హులైన వారికి ఖాళీ స్థలం తాత్కాలికంగా అందిస్తామని తెలిపారు.

# చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించే దిశలో కృషి చేయాలి

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : చేనేత పరిశ్రమను కాపాడుకుంటూ చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించే దిశలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని చేనేత నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని చేనేత సంఘం నాయకురాలు, బీసీ సంక్షేమ మహిళ రాష్ట్ర అధ్యక్షులు వారి స్వగృహంలో సమావేశాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఫిబ్రవరి 22 రాజకీయాలకు అతీతంగా ఐక్య చేనేత కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మంగళగిరిలో జరిగే చేనేత గర్జన పై చేనేత నాయకులు అనేక సమస్యలను చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా చేనేత నాయకులు మాట్లాడుతూ కనుమరుగు అవుతున్న చేనేత పరిశ్రమను, చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ చేనేత గర్జన ద్వారా పలు విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని నాయకులు నిర్ణయించుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన నేతన్న భరోసా రూ.25వేలు వెంటనే అమలు పరచాలని, అదే విధంగా చేనేత పై జిఎస్టిని పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలనీ, చేనేత సహకార సంఘాలకు ప్రభుత్వం చెల్లించవలసిన 203కోట్ల రూపాయల బకాయిలను తక్షణమే చెల్లించాలని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా ఉపాధిని కోల్పోయిన చేనేత కార్మికులకు రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని అందించాలని, నేతన్నలందరికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని వెంటనే అమలు చేయాలని తదితర డిమాండ్ సాధనకై ఫిబ్రవరి 22న మంగళగిరిలోని నేతన్న సర్కిల్ వద్ద జరగనున్న చేనేత గర్జనలో చేనేత కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిర్రాజు రవి, బుడగ వెంకటనారాయణ, నీలూరి శ్రీరాములు, పోలా వెంకటనారాయణ, యుగంధర్, పల్లా నవీన్, గిర్రాజు శశి, దాసరి శ్రీనివాసులు, గడ్డం పార్థసారథి, కోనేటి వెంకటేష్, భాస్కర్, గుర్రం వెంకటస్వామి, జల్లా కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



# క్యాన్సర్ వ్యాధిని ముందుగా గుర్తించాలి

## – రిటైర్డ్ కంటి వైద్య నిపుణులు డాక్టర్ సంకారపు నరసింహులు

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : క్యాన్సర్ వ్యాధిని ముందుగా గుర్తించాలని రిటైర్డ్ కంటి వైద్య నిపుణులు డాక్టర్ సంకారపు నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా వారు ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజలకు కొన్ని విషయాలను తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నేడు ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్ మరణాలు అధికమవుతున్నాయని, దీనికి ముఖ్య కారణం వ్యాధిని ముందుగా గుర్తించాలని, అదేవిధంగా చికిత్స పొందకపోవడమేనని వారు స్పష్టం చేశారు. ప్రజలు కూడా క్యాన్సర్ పట్ల అవగాహన కల్పించడానికి ఈ ప్రయత్నం చేయడం జరుగుతుందని తెలిపారు. ముందస్తుగా స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించుకోవాలని తెలిపారు. పురుషులలో నోరు, గొంతు, ఊపిరితిత్తులు క్యాన్సర్ గా వస్తాయని, అదే మహిళలకు అయితే రొమ్ము, గర్భాశయ ముఖ ద్వారం వద్ద క్యాన్సర్ వస్తాయని తెలిపారు. అంతేకాకుండా పురుషులలో పొగాకు నమలుట, బీడీ, సిగిరెట్ కాల్చుట ముఖ్య కారణమైతే, స్త్రీలలో సంతానానికి సంబంధించిన సమస్యలు ముఖ్యమైనవి అని తెలిపారు. దీర్ఘ కాలముగా జ్వరము, విపరీతముగా బరువు తగ్గుట, ఆకలి మందగించుట లాంటివి సాధారణ క్యాన్సర్ లక్షణములు అని తెలిపారు. కావున ప్రజలు క్యాన్సర్ పట్ల అప్రమత్తమై ముందస్తు పరీక్షలు నిర్వహించుకుని, తొందరగానే గుర్తించి, చికిత్స పొందితే క్యాన్సర్ను త్వరగా నియంత్రించవచ్చునని వారు తెలిపారు.




# ప్రజల ఆశలకు బలమైన వేదిక

## – దిశా నిర్దేశంలో సాగునీటి సంఘాల సమావేశం

కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ : అమరావతి లో నారా చంద్రబాబు నాయుడు తో గురువారం దశ దిశ నిర్దేశంలో జరిగే సాగునీటి సంఘాల అధ్యక్షుల సమావేశంకు మన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆధ్వర్యంలో నియోజకవర్గంలో అన్ని సాగునీటి సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, డైరెక్టర్లు అందరు బయలుదేరడం జరిగింది. ఈ సమావేశానికి వెళ్లడానికి అందరికి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిన మన ప్రభుత్వానికి ముఖ్యంగా మన ఎమ్మెల్యే కి అందరు ప్రత్యేకంగాకృతజ్ఞతలు తెలియజేసారు..





# కొడికొండ లో రీ సర్వే పనులు తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్

చిలమత్తూరు మేజర్ న్యూస్ : చిలమత్తూరు మండలం కొడికొండ గ్రామంలో కొనసాగుతున్న రీ సర్వే కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. రీ సర్వే కోసం నియమించిన అధికారుల బృందం పనితీరును తనిఖీ చేసి, రైతుల భూముల వివరాలు ఖచ్చితమైన కొలతలతో నమోదు చేయాలని సూచించారు. రీ సర్వే ప్రక్రియలో పారదర్శకత ఉండాలని, ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అధికారులకు ఆదేశాలు పాస్ స్పష్టమైన ఆదేశాలు పాస్ పుస్తకాల తయారీ, రీ సర్వే, ఈ కే వై సి అంశాలలో సమన్వయం తో పనిచేసి పనులను త్వరగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ గారు అధికారులను ఆదేశించారు. రైతుల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే ప్రభుత్వ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిలమత్తూరు తహశీల్దార్ శ్రీ మనోజ్ కుమార్ గారు, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ , డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి, మండల సర్వేయర్, గ్రామ సర్వేయర్ తదితర అధికారులు పాల్గొన్నారు.



# జాతీయ క్రీడల్లో మహంతపురం విద్యార్థి

## ఏ న్యూఢిల్లీటూర్ కు గురునాథ్ ఎంపిక

కుందుర్పి(మేజర్ న్యూస్) : న్యూఢిల్లీలో జరిగే 69వ జాతీయక్రీడా పోటీలలో అండర్ 19 బేస్ బాల్ జట్టులో కుందుర్పి మండలం మహంత పురం గ్రామానికి చెందిన విద్యార్థి గురునాథ్ ఎంపిక య్యారు. నూతిమడుగు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల లో 9వతరగతి చదువుతున్న గురునాథ్ బేస్ బాల్ అండర్19 స్కూల్ గేమ్స్ జాతీయక్రీడల్లో ఆంధ్రప్రదేశ్ జట్టు తరపున ఆడుతున్నా డు.మారుమూల ప్రాంతంలోని మహంతపురం గ్రామానికి చెందిన బోయమూర్తి,పవిత్ర దంపతుల కుమారుడు గురునాథ్ బెస్ బాల్ అండర్ 19 జట్టు తరపున దేశ రాజధాని ఢిల్లీలో జరిగే క్రీడా పోటీల్లో పాల్గొనడం చాలా సంతోషమని తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. మండలానికి చెందిన విద్యార్థి జాతీయస్థాయి క్రీడల్లో పాల్గొనే అవకాశం రావడం పట్ల మండలప్రజలు హర్షం వ్యక్తం చేశారు.




# అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలి

## –యువత మత్తుకు బానిసలు కావద్దు –డీయస్పీ కెవి మహేష్

హిందూపురం మేజర్ న్యూస్: యువత గంజాయి, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని హిందూపురం డి.ఎస్.పి. కెవి మహేష్ సూచించారు. శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు మంగళవారం రాత్రి హిందూపురం మున్సిపల్ పరిధిలోని మోతుక పల్లి ఎస్సీ కాలనీలో డి.ఎస్.పి కెవి మహేష్, వన్ టౌన్ సిఐ రాజగోపాల్ నాయుడు, సిబ్బందితో కలిసి కాలనీవాసులతో సమావేశం నిర్వహించారు. తొలుత కాలనీలోని శ్రీరాముడి దేవాలయాన్ని దర్శించుకున్నారు. అనంతరం ప్రజలకు ముఖ్యంగా యువతకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మహేష్ మాట్లాడుతూ, యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సంపాదన చేసుకోవాలన్నారు. యువకులు ఎలా ఎదగాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. హేళన చేసిన వ్యక్తులకు మాటలతో కాకుండా ఆదర్శంగా ఎదిగి సమాధానం చెప్పాలని సూచించారు. అంతేకాకుండా ప్రతి ఏడాది వినాయక చవితి పండుగ సందర్భంగా వేలకు వేలు ఖర్చు పెట్టి డ్రెస్ లు, కళ్ళజోడ్లు లాంటివి కొనుగోలు చేసి మద్యం సేవించి అల్లర్లు సృష్టించేది జీవితం కాదన్నారు. సత్తా ఉంటే, దేవుడి మీద నమ్మకం ఉంటే ఎదిగి ఒక విగ్రహం విరాళం ఇవ్వండి, అప్పుడు నువ్వేంటో ప్రజలకు తెలుస్తుందని హితవు పలికారు. మంచి చదువులు చదువుకొని భవిష్యత్తు మీద దృష్టి పెట్టండని మహేష్ సూచించారు. అల్లరి,చిల్లరగా తిరుగకుండా తల్లిదండ్రుల మాటలు వింటూ చట్టాలను గౌరవించాలని, లేదంటే పోలీస్ పవర్ ఏంటో చూపిస్తామంటూ గట్టిగా హెచ్చరించారు. సీఐ రాజగోపాల్ మాట్లాడుతూ, మోతుకపల్లి ఎస్సీ కాలనీలో సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. మద్యం సేవించి గొడవలు చేయడం, భార్యా భర్తల సమస్యలు, గంజాయి అమ్మడం, వాడటం లాంటి విషయాల గురించి కాలనీ వాసులను అడిగి తెలుసుకున్నారు. అలాంటి వారు ఉంటే భయపడకుండా చట్టాన్ని చేతిలో తీసుకోకుండా పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసులతోపాటు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఎస్.డి.జి.ఎస్ కళాశాలలో మెగా జాబ్ మేళా

హిందూపురం మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని ఎస్.డి.జి.ఎస్ కళాశాలలో బుధవారం రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళా కి దాదాపు 17 ప్రైవేట్ కంపెనీలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ శ్రీ సత్య సాయి జిల్లాలో నిర్వహించే నైపుణ్య కార్యక్రమాల గురించి క్లుప్తంగా వివరించారు. మున్సిపల్ చైర్మన్ డి.ఈ రమేష్ కుమార్ మాట్లాడుతూ, హిందూపురం నియోజక వర్గంలో స్కిల్ డెవలప్ మెంట్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించడం అభినందనీయమన్నారు. నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చదువుతో పాటు ప్రతి ఒక్కరిలో నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో స్కిల్ హబ్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, అక్కడ వెళ్లి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని యువతకు సూచించారు. యువత లక్ష్యసాధన దిశగా చిత్తశుద్ధితో కష్టపడి పని చేస్తే ఎంతటి కష్టతరమైన పని అయినా కూడా విజయవంతం అవుతుందన్నారు. జీవితంలో ఏదైనా సాధించాలనే కసి, తపన, లక్ష్యం ఉండాలని ఉద్యోగం చిన్నదా, పెద్దదా అనే ఆలోచన కంటే ముందు జీవితంలో స్థిరపడాలనే లక్ష్యం ఉండాలన్నారు. కొంత కాలం కష్టపడితే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. సమాజాన్ని తెలుసుకునేందుకు ఒక అడుగు బయటపెట్టి బాహ్య ప్రపంచాన్ని చూస్తే ఎన్నో అవకాశాలు లభిస్తాయన్నారు. నైపుణ్యాలు పెంపొందించుకుంటే మంచి అవకాశాలు లభిస్తాయని సూచించారు. అదే విధంగా సత్య సాయి జిల్లాలో రాబోయే రోజులలో కియా లాంటి పరిశ్రమలు రాబోతున్నాయని, వాటికీ అనుగుణంగా నైపుణ్యాలు పెంపొందించుకోవాలి సూచించారు. యువతీ, యువకులకు సోలార్ రంగంలో శిక్షణలు ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య మాట్లాడుతూ, హిందూపురం శాసన సభ్యులు బాలకృష్ణ ఆదేశాల మేరకు మూడు నెలలకు ఒకసారి హిందూపురం లో జాబ్ మేళాలు నిర్వహిస్తామని తెలిపారు. మరిన్ని పరిశ్రమలు రావడానికి హిందూపురం శాసన సభ్యులు ఎంతో కృషి చేస్తున్నారని తెలియజేశారు. హిందూపురం డిఎస్పీ మహేష్ మాట్లాడుతూ, యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా, డ్రగ్స్ గంజాయి వాటికి దూరంగా ఉండి, తమ చదువుపై దృష్టి పెట్టి, వారి నైపుణ్యాలు పెంపొందించుకొని, స్కిల్ డెవలప్ మెంట్ ద్వారా ఉపాధి అవకాశాలు పొందాలని తెలియజేశారు. జాబ్ మేళాలో ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశామని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ తెలియజేశారు. ఈ మెగా జాబ్ మేళాలో కళాశాల కరెస్పాండెంట్ బైసాని రాం ప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ నాగేంద్ర కుమార్, వివిధ కంపెనీల ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# రుద్ర భూమిలో కాలభైరవ విగ్రహం నిర్మాణ పనులు పర్యవేక్షించిన జేసీ



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలోని పెన్నా నది ఒడ్డున ఉన్న రుద్ర భూమిని మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి బుధవారం పర్యవేక్షించారు. రుద్ర భూమిలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా కాల భైరవ విగ్రహ పనులను పరిశీలించారు. నాణ్యతగా విగ్రహ నిర్మాణం ఉండాలని, పనులు త్వరగా పూర్తిచేయాలని సూచించారు. రుద్రభూమి పరిసరాలు పచ్చదనంతో, పార్కును తలపించేలా ఉండబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎస్వీ రవీంద్రారెడ్డి, విగ్రహం నిర్మాణ చిత్రకారులు తదితరులు పాల్గొన్నారు.